# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

సోమవారం 06 నవంబర్ 2023


## వీరభద్రుడి సేవలో

# తెలంగాణ ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్

రాయచోటి, నవంబరు 5, ప్రభాతవార్త



రాయచోటిలో వెలసిన శ్రీ భద్రకాళీ సమేత వీరభద్రస్వామిని ఆదివారం తెలంగాణ రాష్ట్రం ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జన్నార్ సందర్శించారు. ఆయన ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ ఆయనకు వేద మంత్రాలు, మేళతాళా లతో పూర్ణకుంభ స్వాగతం పలికారు. స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందించడంతో పాటు స్వామి వారి ప్రతిమను సజ్జనార్‌కు ఆలయ ఛైర్మన్ పోలం రెడ్డి విజయమ్మ, ఈవో రమణారెడ్డి అందజేశారు. మన రాష్ట్రం నుంచే కాక ఇతర రాష్ట్రాల నుంచి స్వామి వారి దర్శనానికి వచ్చిన భక్తులకు అన్నదానంతో పాటు వసతి సౌకర్యాలను కల్పించడం చాలా సంతోషంగా ఉందని సజ్జనార్ తెలిపారు. ఈ భద్రకాళీ సమేత వీరభద్రుడి ఆలయం దినదినాభివృద్ధి చెందాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాన్నారు.

## ఆలయాల నిర్మాణాలు వేగవంతం

### – మల్లయ్యకొండ ఛైర్మన్ కె.ఆర్.మల్‌రెడ్డి

తంబళ్లపల్లె, నవంబరు 5, ప్రభాతవార్త:



తంబళ్లపల్లెకు సమీపంలోని మల్లయ్యకొండకు సంబంధించిన ఆలయాల నిర్మాణపు పనులు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి ఆదేశాల మేరకు వేగవంతంగా జరుగుతున్నట్లు మల్లయ్యకొండ ఛైర్మన్ కె.ఆర్.మల్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మల్లయ్యకొండ కింద శ్రీ వినాయక స్వామి, ఆంజనేయస్వామి, కొండ మధ్యలో వెలుగు మల్లమ్మ ఆలయం, కొండపైన సంతానలక్ష్మి గౌరీమాత ఆలయాల నిర్మాణం పనులు ఎగ్జిక్యూటీవ్ ఇంజినీర్ సతీష్, డీఈ గంగయ్య, మల్లయ్యకొండ ఈఓ రమణ ఆధ్వర్యంలో పనులు ముమ్మరంగా జరుగుతున్నట్లు తెలిపారు. ఇప్పటికే ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిమెంపీ మిథున్‌రెడ్డిల సహకారంతో మల్లయ్యకొండ చరిత్రలో లేని అభివృద్ధి జరిగిందని ప్రశంసించారు. ఈ ఆలయాల నిర్మాణాలు పూర్తయితే మల్లయ్యకొండ మరింత అభివృద్ధి చెంది కొండ మరో శ్రీశైలం కొండ ను ప్రతిభింబిస్తుందన్నారు. మల్లయ్య కొండ అభివృద్ధి కోసం సహకరిసఉ్తున్న అ ధికార యంత్రాంగం, ప్రజాప్రతినిధులు,భక్తులు, ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఖరీఫ్‌లో గణనీయంగా తగ్గిన వరిసాగు

## ధాన్యం ధరలకు రెక్కలు



దువ్వూరు, నవంబరు 5, ప్రభాతవార్త

ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో సాగు చేసిన పంటల కంటే తక్కువ విస్తీర్ణంలో వివిధ రకాల పంటలు సాగయ్యాయి. గత ఏడాది కంటే ఈ ఏడాది వరి పంట సాగు మండలంలో గణనీయంగా తగ్గింది. దీంతో వరి ధాన్యం ధరలు రోజు రోజుకు పెరిగి అందుబాటులో లేకుండా పోయాయి. గత ఏడాది, ఈ ఏడాదికి పంట సాగు పరిశీలిస్తే గత ఏడాది ఖరీఫ్ సీజన్‌లో 2920 హెక్టార్లలో వరి పంట సాగు కాగా, ఈ ఏడాది కేవలం 750 హెక్టార్లలో సాగైంది. దీన్ని పరిశీలిస్తే మండలంలో 2200 హెక్టార్ల వరి పంట సాగు తగ్గినట్లు తెలుస్తోంది. దీని వల్ల ధాన్యం ధరలు పెరిగిపోతున్నాయి. కేసీ కాలువకు నీరు రాకపోవడంతో మండలంలో వరి పంట సాగు కాలేదు. కేసీ ఆయకట్టు కింద సుమారు 9 నుంచి 10వేల ఎకరాల్లో వరి సాగు అవుతోంది. ఈ ఏడాది ఎక్కడో కొన్ని చోట్ల బోర్లు ఉన్న చోట మాత్రమే వరి పంట సాగు చేశారు. మొత్తంపైన కేసీ కాలువ ఆయకట్టు కింద దువ్వూరు, మైదుకూరు, చెన్నూరు, ఖాజీపేట, చాపాడు మండలాల్లో సుమారు 70వేల ఎకరాల్లో సాగు చేయాల్సి ఉండగా ఈ ఏడాది కేసీ ఆయకట్టు పరిధిలో వరి సాగు చేయలేదు. కేవలం మండలంలో గొట్టపు బావులు, కుందూ నది పరివాహక ప్రాంతాల్లో 750 హెక్టార్లలో వరి సాగు చేశారు. అలాగే మిగతా పంటలను పరిశీలిస్తే కేపీ ఉల్లి పంట మండలంలో గతేడాది 840 హెక్టార్లలో సాగు చేయగా ఈ ఏడాది 984 హెక్టార్లలో సాగు చేశారు. ఉల్లి పంట సాగు మాత్రం పెరిగింది. వేరుశనగ కూడా 853 హెక్టార్లలో ఈ ఏడాది సాగు చేయగా గత ఏడాది 116 హెక్టార్లలో మాత్రమే సాగు చేశారు. మిగతా పంటలు అంతంత మాత్రమే సాగయ్యాయి. పసుపు పంట కేవలం 93 హెక్టార్లలో సాగు చేశారు. దీంతో పంటల సాగు తగ్గిపోవడంతో వివిధ రకాల పంట ఉత్పత్తులు ధరలు భారీగా పెరిగిపోతున్నాయి. వరి ధాన్యం విషయానికొస్తే 75 కేజీల వరి ధాన్యం బస్తా రూ.3వేల వరకు విక్రయిస్తున్నారు. గత ఏడాది ఇదే సీజన్‌లో రూ.2వేలు ఉండగా ప్రస్తుతం 3వేలకు చేరడంతో బియ్యం ధరలు కూడా పైపైకి పెరిగిపోతున్నాయి. 50 కేజీల బియ్యం బస్తా ప్రస్తుతం రూ.3వేలు పలుకుతోంది. ఇంకా పెరిగే అవకాశాలున్నాయని వ్యాపారులు భావిస్తున్నారు. పంటల సాగు విస్తీర్ణం తగ్గడంతో పంట ఉత్పత్తుల ధరలు పెరిగిపోయాయి. పసుపు తక్కువ విస్తీర్ణంలో సాగు కావడంతో ఈ ఏడాది పసుపు ధర కూడా రూ.10వేలకు చేరింది. ఉల్లి కూడా రూ.20కి కేజీ విక్రయిస్తుండగా ప్రస్తుతం కేజీ రూ.50కి చేరాయి. కరవులో వర్షాలు లేకపోవడం, సకాలంలో వర్షాలు రాకపోవడంతో రైతులు పంటలు సాగు చేయలేకపోయారు. రబీ సీజన్‌లో అయినా పంటలు సాగు చేద్దామంటే ఇప్పటి వరకు వర్షాలు లేకపోవడంతో పంట పొలాలన్నీ బీడుగా మారిపోయాయి. కొద్దిగా కేసీ కాలువ ఆయకట్టు కింద సాగు చేసిన మినుము, మొక్కజొన్న పంటలు సకాలంలో నీరు రాకపోవడంతో ఎండిపోతున్నాయి. కేసీ కాలువకు నీరు రావాలన్నా, ప్రాజెక్టులో నీరు లేకపోవడంతో అవసరమైన నీరు రాలేదు. ఈ ఏడాది కరవు పరిస్థితుల్లో దువ్వూరు మండలంలో పంటల సాగు గణనీయంగా తగ్గిపోవడంతో వ్యవసాయ పనులు కూడా లేకుండా పోయాయి. ఈ ప్రభావం రసాయనిక ఎరువులు, మందుల దుకాణాలపై పడింది. ఎరువులు, మందులు కొనుగోలు చేసే వారే లేరు. వరి సాగు తగ్గిపోవడంతో దీని ప్రభావం మార్కెట్‌పై పూర్తిగా ఉంది. ఏది ఏమైనా ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ రైతులకు కష్టకాలంతో పాటు నష్టాన్ని కూడా మిగిల్చిందని చెప్పవచ్చు. మండలంలో కరవు పరిస్థితులు ఇలా ఉండగా దువ్వూరు మండలాన్ని కరవు మండలంగా ప్రకటించకపోవడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, వ్యవసాయాధికారులు ఒక సారి పరిశీలించి మండలాన్ని కరవు మండలంగా ప్రకటించాలని రైతులు కోరుతున్నారు.

# తికమకగా ఎన్నికల ఓటర్ల జాబితా!



(అన్నమయ్య ప్రతినిధి – ప్రభాతవార్త)

- లబోదిబో మంటున్న ఓటర్లు
- ఆందోళన చెందుతున్న విపక్షాలు
- బిఎల్‌ఓల పనితీరుపై ఆరోపణలు
- అవక తవకలపై వేలల్లో ఫిర్యాదులు
- ఫిర్యాదులు పెండింగ్‌లో ఉన్నాయంటూ గగ్గోలు
- ఓటర్ హెల్ప్‌లైన్‌లో మరింత సమాచారానికై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదులు

తాజాగా విడుదల చేసిన ముసాయిదా ఓటర్ల జాబితా తికమకగా ఉందంటూ ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. ఈ జాబితాను కొంత సవరించాలంటూ వివిధ పార్టీల నేతలతో ఓటర్ల ముసాయిదా తుది జాబితాకు సంబంధించి నిర్వహించే సమావేశాల్లో పాల్గొంటున్న నేతలు అధికారులను కోరుతూ ఇందుకు సంబంధించి తమకున్న అభ్యంతరాలపై ఫిర్యాదులు చేస్తున్నారు. గత జనవరిలో విడుదల చేసిన తుది ఓటర్ల జాబితాలో ఓటు ఉన్నా, తాజాగా విడుదల చేసిన జాబితాలో లేకపోవడంపై చాలామంది ఓటర్లు లబోదిబోమంటున్నారు. ఓటర్ల జాబితాలో అనేకమంది ఓటర్లు పేర్లు గల్లంతవ్వడంపై విపక్ష పార్టీలు తీవ్రస్థాయిలో ఆందోళన చెందుతున్నాయి. ఓటర్ల నమోదు, ఓటర్ల తొలగింపుకు సంబంధించి బూత్ లెవల్ ఆఫీసర్స్ (బిఎల్‌ఓ) పనితీరుపై కూడా పెద్దస్థాయిలో ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. పూర్తిస్థాయి విచారణ లేకుండానే తమకు అందిన పరిమిత సమాచారంతోనే ఓటర్ల తొలగింపుకు బూత్ లెవల్ ఆఫీసర్స్ కారణమయ్యారని ఆరోపిస్తున్నారు. ఇందులో రాజకీయ కుట్రలు కూడా దాగి ఉన్నాయంటూ ఆరోపణలు చేస్తున్నారు. ఓటర్ల జాబితాలో అవకతవకలపై ఒక అన్నమయ్య జిల్లాలోనే ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్ నుండి రాజకీయ పార్టీల నేతలతో జరుగుతున్న పొలిటికల్ మీటింగ్ లలో అధికారులకు వేలల్లో ఫిర్యాదులు చేస్తున్నారు. పొలిటికల్ మీటింగ్‌లలో ఓటర్ల జాబితాకు సంబంధించి అధికారులు చెప్పే మాటలకు ఫిర్యాదుల పరిష్కారంలో చూపడం లేదని, ఈ కారణంగా ఇస్తున్న ఫిర్యాదుల్లో ఇంకా వేల సంఖ్యలో సమస్య పరిష్కారానికి నోచుకోకుండా పెండింగ్‌లో ఉంటున్నాయంటూ విపక్ష నేతలు విమర్శిస్తున్నారు. ఫిర్యాదుల పరిష్కారంలో నిర్లక్ష్యంగా అధికారుల పని తీరు ఉందని, సత్వరం ఈ విషయంలో ఎన్నికల కమీషన్ జ్యోక్యం చేసుకొని అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాల్సిన అవసరముందని విజ్ఞప్తి చేస్తూ పరిష్కారానికి నోచుకోని ఫిర్యాదులపై తిరిగి ఫిర్యాదులు చేయాల్సి వస్తోందని రాజకీయపక్షాల నేతలు చెబుతున్నారు. కొత్త ఓటు కోసం ఫార ం –6 ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చంటున్నారు. ప్రస్తుతం ముసాయిదా ఓటర్ల నమెదును దృష్టిలో ఉంచుకొని ఎన్నికల కమీషన్ ఓటర్ల సౌకర్యార్థం ప్రతి నియోజకవర్గానికి డిప్యూటీ కలెక్టర్, ఆర్టీఓ స్థాయి అధికారితో ఎలక్ట్రోలర్ రిజిస్ట్రేషన్ అధికారి నియా మకం చేసి ఉన్నారు. ఈ ఎలక్ట్రోలర్ ఆధికారి పర్యవేక్షణలోనే ఓటర్ల నమోదు, తొలగింపులు, అప్లికేషన్లు, ఆరోపణలు వంటి అంశాలన్నీ పరిశీలించేలా ఎన్నికల కమిషన్ ఏర్పాట్లు చేసి ఉంది. ప్రతి మండల స్థాయిలో అసిస్టెంట్ ఎలక్ట్రోలర్ అధికారిని, గ్రామ స్థాయిలో ప్రతి పోలింగ్ బూత్‌కి బూత్ లెవల్ ఆఫీసర్ నియామకం జరిగి ఉంది. ప్రతి ఓటర్ తమ ఓటు హక్కు నమో దుతో పాటు ఓటు అక్రమ తొలగింపు అంశాలు పూర్తిగా తెలుసుకునేలా, అవసరమైతే అక్రమంగా ఓటు హక్కు తొలగింపునకు గురైన వారు అందుకు బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకునేలా ఎన్నికల కమిషన్ అన్నీ ఏర్పాట్లు చేసింది. ఇందుకోసం సమాచార హక్కు చట్టంతో పాటు, క్రింది స్థాయిలో ఏర్పాటు చేసిన అధికార వ్యవస్థ ద్వారా న్యాయం జరగకపోతే నేరుగా ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసేలా, కోర్టు ద్వారా కూడా ఓటరు తన హక్కులను కాపాడుకునే వెసులుబాటును ఎన్నికల కమిషన్ కల్పించింది. ఏది ఏమైనా ఓటర్ల తొలగింపు ప్రక్రియలో ఏలాంటి నోటీసులు ఇవ్వకుండా, స్థానికంగా సమగ్ర విచారణ చేయని కారణంగానే ఓటర్ల జాబితా తికమకగా మారిందని రాజకీయపక్షాల నేతలు ఆరోపిస్తున్నారు.

**గ్రామసభల ద్వారానే అర్హుల జాబితా సాధ్యం..!**

ఓటర్ల జాబితాకు సంబంధించి సమస్యల పరిష్కారానికి ఎన్నికల సంఘం శని, ఆదివారాలల్లో పోలింగ్ కేంద్రాల్లో నిర్వహించిన శిబిరాలతో కాకుండా ఆయా వార్డులు, గ్రామ సభలు నిర్వహణ ద్వారానే అర్హులైన ఓటర్ల జాబితా సాధ్యమవుతుందని నిపుణులు పేర్కొంటున్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో నిర్వహిస్తున్న శిబిరాలల్లో బూత్ లెవల్ ఆధికారులను అందుబాటులో ఉంచారు. అయితే ఎంతమంది ఓటర్లు ఈ శిబిరాలకు వెళ్ళారన్నది ఒకసారి ఆలోచిస్తే 10శాతం మంది కూడా వెళ్ళలేదన్నది నిర్వివాదాంశం. కనుక శిబిరాల నిర్వహణను తప్పుపట్టక పోయినా బూత్‌లెవల్ అధికారుల ద్వారానే గ్రామాల్లో, వార్డుల్లో గ్రామసభలు నిర్వహిస్తే అర్హుల జాబితా నిక్కచ్చిగా తయారయ్యేందుకు వీలవుతుంది. ఇప్పటికైనా ఎన్నికల కమీషన్ సమగ్ర విచారణ జరిపి, గ్రామసభలు నిర్వహించి అర్హులైన ప్రతి ఒక్కరిని ఓటర్ల జాబితాలో చేర్పించాలి. అప్పుడే అర్హులైన ప్రతి ఓటరు ఓటు హక్కు పొందుతారు. లేకుంటే అక్షరజ్ఞానం లేని చాలామంది ఎన్నికల సమయానికి కాని తమ ఓటు ఉందా లేదా అన్నది తెలుసుకునేందుకు వీలు కలుగదు. ఎన్నికల సమయంలో ఓటు లేకుంటే ఇలాంటి వారు ఓటు వేసే పరిస్థితులుండవు. కనుక రాజకీయ పక్షాలు, వివిధ వర్గాల ప్రజల నుండి అందుతున్న ఫిర్యాదులు, సూచనలు, సలహాలు పరిశీలన లోకి ఎన్నికల కమీషన్ తీసుకొని అర్హులైన ప్రతి ఒకరికి ఓటు హక్కు కలి ్పంచేలా చర్యలు తీసుకోవాల్సి ఉంది. ప్రతి గ్రామంలో, ప్రతి వార్డులో గ్రామసభలు నిర్వహించడం ద్వారానే ఓటర్లు తమ పేర్లు ఓటర్ల జాబితాలో ఉన్నాయా?లేవా? అన్నది తెలుసుకునేందుకు వీలు కలుగుతుంది. ఈ విషయంలో ఎన్నికల కమిషన్ స్పందించాలని ప్రజలు కోరుతున్నారు.

# సంతృప్తి స్థాయిలో సంక్షేమ పథకాలు

## గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో డిప్యూటీ సీఎం అంజాద్‌బాష



కడప నవంబర్ 5, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం లోనే సంక్షేమ పథకాల క్యాలండర్ ద్వారా ప్రతి గడపకు సంతృప్తి స్థాయిలో సంక్షేమ పథకాలు అందిస్తున్నారని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని దీవించాలని ఉపముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్ అన్నారు. ఆదివారం 'గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా...23వ డివిజన్ టి.విజయ లక్ష్మి కార్పొరేటర్, ఇంచార్జ్ టి. రవీంద్ర రెడ్డి (ఐస్ క్రీమ్ రవి రెడ్డి) ఆధ్వర్యంలో నాగరాజు డిసిసి బ్యాంక్ ఎదురుగా ఉన్న వీధి నుండి ప్రారంభించి పలు వీధులు, ప్రాంతాలను సందర్శించారు. మధ్యాహ్నం నాగరాజుపేట సన్ రైజ్ దగ్గర నుండి ప్రారంభించిపలు వీధులు, ప్రాంతాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఏవిధంగా ప్రజలకు చేరుతున్నాయని అడిగి తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను వారికి వివరించి, వార్డులోని అన్ని ఇళ్లకు తిరుగుతూ కుటుంబాలను కలుసుకోవడంతో పాటు, వారు పొందుతున్నలబ్ధి సమాచారంతో కూడిన ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి సంతకం చేసిన బుక్‌లెట్‌ను అందజేశారు. ఆయన మాట్లాడుతూ.. పాదయాత్రలో జగన్మోహన్ రెడ్డి పేదల కష్టాలు తెలుసుకొని వారి సంక్షేమం కొరకు నవరత్నాల పథకాలను ప్రవేశపెట్టి ఎటువంటి అవినీతికి తావు లేకుండా పారదర్శకంగా అమలు చేస్తున్నారన్నారు. దేశంలో ఇన్ని రాష్ట్రాలు ఉన్నా ఇంత గొప్పగా పేదల గురించి ఆలోచించి సంక్షేమ పథకాలు అమలు చేయలేదన్నారు. కడప నగరంలోని 125 ఎకరాలు భూమిని కొనుగోలు చేసి లేఅవుట్ వేసి పేదలకు 25 వేలకు పైగా ఇంటి స్థలాలు పంపిణీ చేశామన్నారు. కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి తోపాటు కార్పొరేటర్ 23 డివిజన్ టి.విజయలక్ష్మి ఇంచార్జ్ టి.రవీంద్రరెడ్డి (ఐస్‌క్రీమ్ రవి రెడ్డి), మార్కెట్‌యార్డు వైస్‌చైర్మన్ ఇబ్రహీంమియా, కార్పొరేటర్ షేక్ మహమ్మద్ షఫీ, అజ్మతుల్లా ఖాన్, నాయకులు సుభాన్‌బాషా, నారపురెడ్డి సుబ్బారెడ్డి, తోట కృష్ణ, పెద్దిరెడ్డి రామ్మోహన్ రెడ్డి, జయచంద్రారెడ్డి, అబ్దుల్ రౌఫ్, మల్లా రెడ్డి, అహమ్మద్, ఎస్. లక్ష్మీ నారాయణ, చెక్లెట్‌గౌస్, రమేష్ రెడ్డి, పసుపులేటి మనోజ్ కుమార్, ఎస్టీ సెల్ నాయక్, సిహెచ్ సునీల్ కుమార్, మహిళా నాయకురాల్లు టి. వెంకటసుబ్బమ్మ, పత్తి రాజేశ్వరి, మరియ, నసీమ్ సుల్తాన, నారాయణమ్మ, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతులు నష్టపోకుండా

# సాగునీటికై ప్రత్యామ్నాయ ఏర్పాట్లు

## ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి వెల్లడి



ప్రొద్దుటూరు నవంబర్ 5, ప్రభాతవార్త

ప్రొద్దుటూరు నియోజకవర్గంలోని రైతులు నష్టపోకుండా సాగు నీటికై మైలవరం నుండి రాజోలుకు నీటిని తరలించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేశామని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి వెల్లడించారు. ఆదివారం స్థానిక రోడ్లు భవనాల శాఖ అతిథి గృహ ఆవరణలో ఇరిగేషన్ అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ గత పది రోజుల క్రితమే వర్షాభావంతో సాగునీరు లేక పంటలు దెబ్బతిని రైతులు నష్టపోతున్నారన్న ఉద్దేశంతో ప్రత్యామ్నాయ ఏర్పాట్లకై జిల్లా కలెక్టర్ తో చర్చించామన్నారు. సానుకులంగా స్పందించిన జిల్లా కలెక్టర్ ఇరిగేషన్ అధికారులకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారన్నారు. గతంలో రాజోలు నుండి రాజుపాలెం చాపాడు బ్రాంచ్ కెనాల్ లకు నీటి సరఫరా ఉండేదని తెలిపారు కానీ వర్షాభావంతో ఈ సంవత్సరం రాజోలు నుండి 70శాతం దాకా నీటిని సాగునీటికే సరఫరా చేసామని మిగిలిన 30శాతం నీటిని మైలవరం నుండి ఉత్తర కెనాల్ ద్వారా రాజోలుకు తరలించి రెండు మూడు రోజుల్లో పంటపొలాలకు అందిస్తామన్నారు. చంద్రబాబు పాలనలో ప్రతి సంవత్సరం వర్షభావంతో రైతులు ఎంతో నష్టపోయారని కానీ ఎలాంటి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయకపోగా చేతులెత్తేశారన్నారు అలాంటి టిడిపి నాయకులు మొసలి కన్నీరు కారుస్తూ రైతులపై కపట ప్రేమను చూపిస్తూ జగన్ ప్రభుత్వాన్ని విమర్శించడం కేవలం టిడిపి ఉనికి కాపాడుకోసమేనని విమర్శించారు. జగన్ ప్రభుత్వం రైతుల కోసం రైతు భరోసా అందిస్తుందన్నారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా వ్యవసాయనికి అవసరమయ్యే పనిముట్లతో పాటు విత్తనాలు ఎరువులు అందుబాటులో ఉంచామన్నారు. గతంలో డాక్టర్ వైఎస్ఆర్ వ్యవ సాయం పండగ అన్నారని, వ్యవసాయం దండగ అన్న టిడిపి రైతుల గురించి మాట్లాడే అర్హత కోల్పోయింది అన్నారు. ఏదో ఒక కారణంతో నిత్యం టిడిపి నాయకులు జగన్ ప్రభుత్వంపై విమర్శలు చేయడం తగదన్నారు ఈ సమావేశంలో కేసి కెనాల్ తిరుమలేశ్వర్‌రెడ్డి, మైలవరం డిఈ బ్రహ్మానందరెడ్డి, ఏఈలు హనుమా రెడ్డి, లలిత, వైసిపి రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నర సింహారెడ్డి, రాయల సీమ పోలీస్ కంప్లైంట్ అథారిటీ సభ్యులు కాకర్ల నాగ శేషా రెడ్డి, కౌన్సిలర్ వరికూటి ఓబులరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## కేసులకు భయపడి

# కేంద్రాన్ని ప్రతిఘటించలేకపోతున్న సీఎం

## రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి



పులివెందుల, నవంబర్ 5, ప్రభాతవార్త

రాష్ట్ర సంక్షేమాన్ని, రైతుల శ్రేయస్సు ను పక్కన పెట్టి చంద్రబాబునాయుడు, లోకేష్, రామోజీరావుల మీద కేసులు పెట్టడంపైన సీఎం జగన్ శ్రద్ధ పెట్టారని రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి అన్నారు. పులివెందుల పట్టణంలోని తన నివాసంలో ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో వర్షాలు లేక తీవ్ర కరువు పరిస్థితులు ఏర్పడ్డాయని, కానీ వాటిని పట్టించుకోకుండా అక్రమ కేసులు పెట్టి సీఎం వ్యక్తిగతంగా కక్షలు తీర్చుకోవడానికి ప్రాధాన్యత చూపుతున్నారన్నారు. రాష్ట్ర అధికార యంత్రాంగం కానీ, ముఖ్యమంత్రి కానీ కరువు నియంత్రణ చర్యలు తీసుకున్న పాపాన పోలేదన్నారు. అన్నమయ్య జిల్లాలో 30 మండలాలు ఉంటే 18మండలాలను కరువు మండలాలుగా ప్రకటించారని, కానీ కడప జిల్లాలో ఉన్న 33 మండలాల్లో ఒక్క మండలాన్ని కూడా కరువు మండలంగా ప్రకటించకపోవడంపై ఆయనకు రైతులపై ఏ మాత్రం అభిమానం ఉందో అర్థం అవుతోందన్నారు. కేసీ కెనాల్ ఆయకట్టు ప్రాంతంలో పంటలు ఎవరూ సాగు చేయవద్దని అధికారులు, కలెక్టరు ప్రకటించారంటే రాష్ట్రంలో ఏ మేరకు తీవ్ర కరువు పరిస్థితులు ఉన్నాయో అర్థం చేసుకోవచ్చన్నారు. కనీసం కేంద్ర ప్రభుత్వానికైనా ఈ రాష్ట్ర కరువు పరిస్థితులపై నివేదికలు పంపితే కరువు బృందం రాష్ట్రంలోని కరువు ప్రాంతాలలోనూ, రాయలసీమ ప్రాంతాల్లోను పర్యటిస్తే కేంద్రం నుండి ఈ ప్రాంత రైతాంగానికి ఎంతో కొంత సాయం అందుతుందన్నారు. ఆ దిశగా కూడా ప్రభుత్వం చర్యలు తీసుకోకపోవడం దారుణం అన్నారు. రాష్ట్రంలో లోపభూయిష్టమైన బీమా విధానాన్ని జగన్‌మోహన్‌రెడ్డి అవలంబించడం వలన రైతులకు తీవ్ర అన్యాయం జరుగుతోందన్నారు. ప్రధాని ఫసల్ బీమా పథకం కింద ఉండి ఉంటే పంట నష్టపోయినా, విత్తనం వేయకపోయినా 25శాతం బీమా కంపెనీలు చెల్లించే వన్నారు. ప్రభుత్వం నుండి ఇన్‌పుట్ సబ్సిడీ కూడా అందేదని, కానీ జగన్ అవలంబిస్తున్న పథకం ద్వారా ఈ ప్రాంత రైతులకు ఎటువంటి ప్రయోజనాలు అందక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రయోజనాల కోసం కేంద్ర ప్రభుత్వం కృష్ణాజలాల వాటాల పంపకం గురించి 2015 బ్రిజేష్ ట్రిబ్యునల్ పంచిన వాటాలను మళ్లీ పునఃసమీక్షించాలని ఆదేశించిందన్నారు. ఇలా పునఃసమీక్షించే అధికారం ట్రిబునళ్లకు లేదని ప్రతిఘటించలేకపోవడం కూడా సీఎం జగన్ అసమర్థతకు నిదర్శనం అన్నారు. మళ్లీ వాటాలు, పంపకాలు జరిగితే రాయలసీమలో మిగులు జలాల మీద ఆధాపడి ఉన్న గాలేరు–నగరి, హంద్రీ–నీవా వంటి ప్రాజెక్టులకు చుక్కనీరు కూడా రాదన్నారు. తెలంగాణలో కేసీఆర్ కృష్ణానది మీద ఎత్తిపోతల పథకాలు నిర్మిస్తున్నా సీఎం జగన్ నోరు మెదపకపోవడం ఆశ్చర్య కరమన్నారు. నిర్మాణాల వల్ల ముఖ్యంగా రాయలసీమకు

## అశేష జనవాహిని మధ్య కొండయ్యస్వామి జన్మదిన వేడుకలు

మైదుకూరు నవంబర్ 5, ప్రభాతవార్త



మైదుకూరు మున్సిపాలిటీ పరిధిలోని ధరణి తిమ్మాయపల్లి గ్రామంలో ఆదివారం అవధూత శ్రీ కొండయ్య స్వామి 42వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరము స్వామి భక్తులకు దర్శనమిచ్చి ఆశీర్వదించారు. ఈ వేడుకకు సుమారు 20 వేలకు పైగా భక్తులు హాజరై స్వామివారిని దర్శించుకున్నారు పుట్టినరోజు సందర్భంగా 3వేల కేజీల కేకును స్వామి వారు కట్ చేసి ఆయన చేతుల మీద స్వయంగా భక్తులకు పంచిపెట్టారు. భక్తుల కోసం అన్నదానం కార్యక్రమం చేపట్టారు. నాలుగు రోజులు చేపట్టే ఈ కార్యక్రమంలో కోలాటం, చెక్క భజన, జబర్దస్త్ కార్యక్రమాలతో ధరణి తిమ్మాయి పల్లె ఎంతో సందడిగా మారింది. సుమారు పది క్వింటాల్లకు పైగా బియ్యం అన్నదానం కార్యక్రమం నకు ఉపయోగించారు. సోమవారం రాష్ట్రస్థాయిలో వృషభ రాజులచే బండలాగుడు పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. సోమవారం చిన్న బండ పెద్ద బండ లాగుడు పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బండలాగుడు పోటీలలో గెలుపొందిన వారికి మొదటి బహుమతిగా 3లక్షలు, రెండో బహుమతి రెండు లక్షల రూపాయలు నగదు పారితోషికం అందిస్తున్నట్లు తెలిపారు. మంగళవారం మనుషుల చేత గుండెత్తు పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మొదటి రోజు 42వ పుట్టినరోజు సందర్భంగా మైదుకూరు మున్సిపల్ చైర్మన్ మాచునూరు చంద్ర స్వామివారిని దర్శించుకుని ఆశీస్సులు తీసుకున్నారు. అలాగే డి.ఎస్.పి వంశీధర్ గౌడ్, అర్బన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఏ.పీ మస్తాన్ సబ్ ఇన్స్పెక్టర్లు మద్దులేటి, రమణ హాజరై స్వామి వారి ఆశీస్సులు పొందారు. అక్కడికి విచ్చేసిన ఎస్ఎస్ జన వాహినికి ఎలాంటి ఇబ్బదులు కలగకుండా పోలీసు సిబ్బంది తగు జాగ్రత్తలు తీసుకున్నారు. వరుణదేవుడు కరుణించడంతో భక్తులకు ఎలాంటి ఇబ్బంది జరగకుండా పోలీస్ సిబ్బంది వర్షం పడుతున్న లెక్కచేయకుండా వర్షంలో తడుస్తూ భక్తులను అదుపు చేశారు. భక్తులు వర్షంలో తడుస్తూ స్వామివారిని దర్శించుకున్నారు. అక్కడికి వచ్చిన భక్తులు కొండయ్య స్వామిని దర్శించుకుంటే ఆయురారోగ్యాలు రుణ బాధలు ఇంటి సమస్యలు తీరి సుఖసంతోషాలతో ఉన్నామని అందుకే ప్రతి 15 రోజులకు నెలకు ఒకసారి కొండయ్య స్వామి దర్శనానికి వస్తూ ఉంటామని అన్నారు.


గరీబ్ కళ్యాణ్ అన్నయోజన పథకాన్ని పొడిగించిన ప్రధాని మోడీ 2లో

మద్యం, ఇసుక అవినీతిపై విచారణ జరిపించాలి 3లో

## బిజెపి మండల కమిటీ సమావేశం

**ఖాజీపేట, నవంబరు 5, ప్రభాతవార్త:**



మండలంలోని బీసీ కాలనీలో కడప జిల్లా బిజెపి ఉపాధ్యక్షురాలు లక్ష్మీదేవి, మండలాధ్యక్షుడు అజయ్ కుమార్ అధ్యక్షతన మండల కమిటీ ఏర్పాటు చేశారు. అలాగే బూతు కమిటీలు, శక్తి కేంద్రాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మైదుకూరు నియోజకవర్గ కన్వీనర్ మాచనూరు సుబ్బరాయుడు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండలాధ్యక్షుడు అజయ్ కుమార్ జిల్లా ఉపాధ్యక్షురాలు లక్ష్మీదేవి, బిజెపి ఎస్సీ మోర్చా ఖాజీపేట మండలాధ్యక్షుడు ఉదయ్, ఉపాధ్యక్షుడు కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శి నరహరి వెంకటరమణ, చాపాడు మండల అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**ప్రొద్దుటూరు అర్బన్, నవంబరు 5, ప్రభాతవార్త:**



అనిబిసెంట్ మున్సిపల్ హైస్కూలు 1978-79 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం టిటిడి కళ్యాణమండపంలో ఘనంగా నిర్వహించారు. ఆనాటి మున్సిపల్ రిటైర్డ్ హెడ్మాస్టర్ సంపత్, రిటైర్డ్ టీచర్ కొవ్వూరు రాజగోపాల్ రెడ్డిలను పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానం చేసి వారికి జ్ఞాపకలు అందజేశారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు గురువులు ఏర్పరచిన బాటలో తమ భవిష్యత్తు నేటి సమాజంలో ఒక స్థానాన్ని కల్పించిందని పేర్కొన్నారు. పూర్వ విద్యార్థులు బివి నాగప్రసాద్,రంగనాథ్, సాకం ప్రభాకర్ రెడ్డి, శాంతారామ్, కంభం పాములేటి, రషీద్ ఖాన్ తదితర విద్యార్థులు రిటైర్డ్ హెడ్మాస్టర్ సంపత్,రాజగోపాల్ రెడ్డిలను ఈ కార్యక్రమంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ జీవితంలో ఎన్నో ఆశలతో లక్ష్యాలతో జీవిత లక్ష్యాన్ని చేరుకోవాలని ఆరాట పడ్డానని,కాలగమనంలో మన ఆలోచనలు ఫలించాలని,పూర్వ విద్యార్థులు తమ జీవితంలో సుఖ సంతోషాలతో ఆనందంగా జీవితం గడపాలని ఆశీర్వదించారు.

## అవధూత సన్నిధిలో ఉచిత వైద్యశిబిరం

**మైదుకూరు, నవంబరు 5, ప్రభాతవార్త:**



అవధూత శ్రీ కొండయ్య స్వామి 42వ జన్మదిన వేడుకల సందర్భంగా ధరణి తిమ్మాయ పల్లి గ్రామంలొ కొండయ్య స్వామి ఆశ్రమం ఎదురుగా భక్తులందరి కోసం బద్వేల్ రోడ్డు భారత్ హాల్ దాటిన తరువాత, HP పెట్రోల్ బంకు దగ్గర, ఎస్.ఎల్.ఆర్ హాస్పిటల్ వైద్యులు డాక్టర్. మూలె రామ అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో మెడికల్ క్యాంప్ నిర్వహించారు. ఉదయం 7 గం నుండి సాయంత్రం 5గంటల వరకు దాదాపు 450 మందికి బిపి,షుగర్ పరీక్షలు ఉచితంగా నిర్వహించి మందులు ఉచితంగా పంపిణీ చేశారు, భక్తులు మరియు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఈ సౌకర్యాన్ని వినియోగించుకొన్నారు. ఈరోజు స్వామి దగ్గర వైద్య శిబిరం పెట్టడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.

## బీజేపీ మండల సమావేశం



**దువ్వూరు, నవంబరు 5, ప్రభాతవార్త:**

దువ్వూరులోని ఓ క ల్యాణ మండలంలో భారతీయ జనతా పార్టీ మండల కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఇందులో మండల కన్వీనర్ రాజగోపాలరెడ్డి అధ్యక్షతన జరిగతింది. బీజేపీ జిల్లా అధ్యక్షుడు శశిభూష ణ్రెడ్డి, కార్యవర్గ సభ్యుడు ఆరవేటి హరికృష్ణ పాల్గొని మాట్లాడుతూ మండలంలో బీజేపీ బలోపేతానికి కృషి చేస్తామన్నారు. బీజేపీ ప్రజాస్వామ్య లక్షణాలను పునికిపుచ్చుకున్న పార్టీ అని గత కొన్ని సంవత్సరాలుగా బలమైన భారతదేశంగా చేయడంలో ప్రదాని మోదీ కృషి చేస్తున్నారన్నారు. పేదలకు అనేక పథకాలు అమలు చేస్తున్నారన్నారు. దువ్వూరు సెంటరులో నిరుపయోగంగా పోలీసు క్వార్ట ర్స్ స్థలాన్ని ఆర్టీసీ బస్టాండు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో దువ్వూరు మండల బీజేపీ అధ్యక్షునిగా పెద్దసింగనపల్లెకు చెందిన పల్లె సుబ్బారెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సమావేశంలో గుర్రప్ప, బ్రహ్మాచారి, ప్రతాప్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## వరదబాధిత గ్రామాలకు వెళుతున్న గంటా నరహరి అరెస్ట్

### పోలీసుల తీరు దారుణం

**రాజంపేట అర్బన్, నవంబరు 5 ప్రభాతవార్త**



వరద బాధిత గ్రామాల పర్యటనకు వెళుతున ్న రాజంపేట టిడిపి నేత గంటా నరహరిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఆయన నివాసం వద్ద నుంచి పులపత్తూరుకు బయలుదేరుతున్న సమయంలో పోలీసులు అడ్డుకోవడంతో కొద్దిసేపు ఉద్రిక్తత చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే అన్నమయ్య ప్రాజెక్టు కింద సర్వస్వం కోల్పోయిన పులపత్తూరు, ఇతర గ్రామాల్లో పర్యటించేందుకు గంటా నరహరి పర్యటన ఖరారు చేసుకున్నారు. ఆదివారం ఉదయం పులపత్తూరుకు వెళ్లేందుకు భోజన ఏర్పాట్లు కూడా చేసుకున్నారు. ఈ విషయం ముందే తెలుసుకున్న రాజంపేట అర్బన్ సిఐ నరసింహారావు విద్యానగర్‌లోని నరహరి నివాసం వద్దకు చేరుకున్నారు. ఉదయమే బయటకు రాకుండా గృహనిర్బంధం చేశారు. పర్యటనకు వెళ్లేందుకు తెలుగుదేశంపార్టీ నాయకులు అక్కడికి చేరుకున్నారు. ఆకేపాడులో మెగా వైద్యశిబిరం జరుగుతుందని వైఎస్ఆర్‌పార్టీ నాయకులతో పాటు పెద్దఎత్తున రోగులు ఆకేపాడు వైద్యశిబిరానికి వస్తున్నారని పర్యటనను వాయిదా వేసుకోవాలని సిఐ నరహరిని కోరారు. అమర్‌నాథ్‌రెడ్డి ఆరోగ ్య శిబిరం ఏర్పాటు చేశారని, తాము కూడా వరద బాదితుల కు సేవాభావంతోనే ఆదుకునేందుకు భోజన ఏర్పాటు చేసేందుకు పర్యటన ఖరారు చేసుకున్నామని నరహరి వివరించారు. వైకాపా నేతల శిబిరానికి తమ పర్యటనకు లింకు ఏమిటని ప్రశ్నించారు. తాము వరదబాదితులకు సహాయం అందించేందుకు వెళుతున్నామని, తాము ఎలాంటి ఆందోళన చేసేందుకు వెళ్లడంలేదని స్పష్టం చేశారు. అయితే సిఐ నరసింహారావు ఆకేపాడు ప్రాంతమం తా ఒకటేనని, మరొక రోజుకు వాయిదా వేసుకోవాలని కోరారు. ఇప్పటికే భోజన ఏర్పాట్లు చేశామని, బాధితులు తమ కోసం ఎదురు చూస్తున్నారని, అడ్డుకోవడం సరికాదని నచ్చజెప్పారు. సిఐ అంగీకరించకపోవడంతో పులపత్తూరు వెళ్లేందుకు సిద్ధమయ్యారు. వెంటనే పోలీసులు అదుపులోకి తీసుకునే ప్రయత్నంలో ఉద్రిక్తత చోటు చేసుకుంది. పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పోలీసులు నరహరిని అదుపులోకి తీసుకుని రాజంపేట అర్బన్ పోలీసుస్టేషన్‌కు తరలించా రు. సాయంత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా నరహరి మాట్లాడుతూ పోలీసుల తీరు సరికాదన్నారు. అధికారపార్టీ కార్యక్రమం జరుగుతుంటే ప్రతిప క్షాలు అటువైపు వెళ్లకూడదా అని ప్రశ్నించారు. ఇంతకంటే అరాచకం ఏముంటుం దని ప్రశ్నించారు. ఇందుకు అధికార పక్షం ప్రజలకు సమాధానం చెప్పాల్సిందేనని డిమాండ్ చేశారు. ఇలాంటి నిరంకుశ వైఖరికి మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. నరహరిని మేడా విజయశేఖర్‌రెడ్డి పోలీసుస్టేషన్‌లో కలిసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు గన్నే సుబ్బనరసయ్యనాయుడు, యెద్దల విజయసాగర్, సిద్దవటం నేత నాగమునిరెడ్డి, వడ్డెర సంఘం

## తప్పుడు కేసులు పెడుతున్న ఎమ్మెల్యే రాచమల్లు

### కమలాపురం టిడిపి ఇన్‌చార్జ్ పుత్తా నరసింహారెడ్డి

**ప్రొద్దుటూరు అర్బన్, నవంబరు 5, ప్రభాతవార్త:**



వైసీపీ నాయకుల అరాచకాలపై ప్రశ్నిస్తే తప్పుడు కేసులు పెడతారా కమలాపురం టిడిపి ఇన్‌చార్జ్ పుత్తా నరసింహారెడ్డి ప్రశ్నించారు. ఆదివారం స్థానిక వైఎంఆర్ కాలనీలోని టిడిపి ప్రొద్దుటూరు నియోజకవర్గ ఇన్ చార్జ్ ప్రవీణ్ కుమార్ రెడ్డి నివాసంలో ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించిన అనంతరం పుత్తా విలేఖరులతో మాట్లాడుతూ ప్రొద్దుటూరులో ఎమ్మెల్యే అరాచకాలకు టిడిపి కార్యకర్తలు బలవుతున్నారని అన్నారు. డ్వాక్రా మహిళల విషయంలో ప్రవీణ్ ఇంటి పైనే వైసీపీ నాయకులు దాడి చేసి తిరిగి వారిపైనే కేసులు నమోదు చేసి, జైలు పాలు చేశారన్నారు. తప్పులు, దాడులు చేసేది వైసీపీ అయితే కేసులు మాత్రం టిడిపి వారిపైన నమోదు చేయడం పరిపాటిగా మారిందన్నారు. బెనర్జీ పై గతంలో ఎమ్మెల్సీ రమేష్ యాదవ్, వైసీపీ కౌన్సిలర్లను బెదిరించిన విషయంలో కేసులు నమోదయ్యాయని గుర్తు చేశారు. బెనర్జీ, టిడిపి కార్యకర్తలు భరత్, రాము ల మధ్య వాగ్వాదం, దాడి విషయంలో ప్రవీణ్ పేరు చేర్చడం సరికాదన్నారు. త్వరలో మా ప్రభుత్వం అధికారంలోకి రాగానే అధికార పార్టీకి వత్తాసు పలికే అధికారులపై కూడా చర్యలు తప్పవని అన్నారు. ప్రొద్దుటూరులో జరుగుతున్న పరిణామాలపై త్వరలోనే డిజిపి ని కలిసి తెలుపుతామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఈ. వి. సుధాకర్ రెడ్డి, బండి భాస్కర్ రెడ్డి, జి. వి. ప్రతాప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఓపీఎస్ అమలుతో దేశం దివాలా తీస్తుందనడం అవివేకం

### ఒంటేరు శ్రీనివాసులరెడ్డి

**ప్రొద్దుటూరు అర్బన్, నవంబరు 5, ప్రభాతవార్త:**

పాత పింఛను పథకాన్ని అమలు చేయడం వలన దేశం దివాలా తీస్తుందని మాజీ ఐఏఎస్ అధికారి జయప్రకాష్ నారాయణ చెప్పడం అవివేకమని ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసులరెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 2004 తరువాతే పాత పింఛను పథకం రద్దు చేశారని మరి అన్ని దశాబ్దాలుగా ఆ పథకం అమలులో ఉండగా దేశం దివాలా తీయలేదే అని ప్రశ్నించారు. ఇప్పటికీ పదవీ విరమణ చేస్తున్న ఉద్యోగులకు పాత పింఛను పథకంలో భాగంగానే పింఛను డబ్బు అందుతోందని , అవగాహన లేమితో ఓపీఎస్ పై వ్యాఖ్యలు చేయడం తగదన్నారు. ఓపీఎస్ అమలు వల్ల ఎటువంటి ఆర్థిక భారం ఉండబోదని సాక్షాత్తూ కాగ్ నివేదికే చెప్పిందని అయినప్పటికీ ప్రభుత్వాలు ఓపీఎస్ పై వెనకడుగు వేయడం సమంజసం కాదన్నారు. దేశ ఆర్థిక స్థితి మెరుగుపడాలంటే ప్రజలపై పన్నుల భారం వేయడం తగదని, దేశంలో ఉన్న సంపద వనరులను సద్వినియోగం చేసుకుంటే ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చన్నారు. ఒక ఐఏఎస్ అధికారిగా పనిచేసిన వ్యక్తి ఇలా ఉద్యోగులపై విషం కక్కేలా వ్యాఖ్యలు చేయడం ఆమోదయోగ్యం కాదన్నారు. ఇలాంటి అవగాహన రాహిత్యం వల్లనే ఆయన పార్టీ రాజకీయంగా దివాలా తీసిందని , అలంటి పార్టీ నాయకుడు ఇలా ఉద్యోగులు, దేశ ఆర్థిక పరిస్థితి గురించి సూచనలు ఇవ్వడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఉద్యోగుల అభీష్టం మేరకు పలు రాష్ట్రాలు తిరిగి ఓపీఎస్ అమలు చేస్తున్నాయని, భవిష్యత్తులో ఉండబోయేది సిపిఎస్ ఉద్యోగులే అయినందున దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో పాత పింఛను పథకం అమలు చేయడం ఎంతో శ్రేయస్కరం అన్నారు. రాష్ట్రంలో ఉద్యోగుల వేతనాలు ఎస్ బీ ఐ బ్యాంకు ద్వారా అందుతున్నాయని, ప్రభుత్వం ఆ బ్యాంకు సహకారంతో పాత పింఛను పథకం అమలు చేసే ఆలోచన చేయాలన్నారు..

## వీహెచ్‌పీ నెలవారీ సమావేశం

**చిన్నమండెం, నవంబర్ 5(ప్రభాతవార్త):**



విశ్వ హిందూ పరిషత్ అన్నమయ్య జిల్లా నెలవారీ సమావేశం మండలంలోని బలిజపల్లెలోనిశ్రీ సీతారామాలయంలో మండల అధ్యక్షుడు మహేందర్‌రాజు ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి అన్నమయ్య విభాగ్ కార్యదర్శి రెడ్డయ్యరాజు, జిల్లా ఉపాధ్యక్షుడు ఆంజనేయరెడ్డి, పెనగలూరు, లక్కిరెడ్డిపల్లి, రాయచోటి, రైల్వేకోడూరు ప్రఖండ కార్యకర్తలు, కడప, నారాయణ ఎం.లక్ష్మినారాయణ, సుబ్బిరెడ్డి, ఆంజనేయరెడ్డి వేడుకమని, చిన్నమండెం మండల కార్యకర్తలు, ఆలయ ధర్మకర్త నాగభూషణం పాల్గొన్నారు. ఈ సమావేశంలో జనవరి 22న అయోధ్య రామ శ్రీరామ జన్మభూమిలో శ్రీరామచంద్రుని విగ్రహ ప్రతిష్ట మరియు ప్రాణ ప్రతిష్ట సందర్భంగా అయోధ్యలో పూజలు నిర్వహించి పంపేటువంటి అక్షింతలు రాముల వారి చిత్రపటం ప్రతి హిందువు గృహానికి పంపిణీ చేసేందుకు గాను ప్రతి మండలానికి ఇద్దరు కార్యకర్తలను నియమించడం జరిగింది. వారి ద్వారా ప్రతి హిందూ కుటుంబానికి కూడా పంపిణీ జరుగుతుందని వారు తెలియజేశారు.

## అసెంబ్లీలో 90, పార్లమెంటులో 12 సీట్లు బిసిలకు కేటాయించాలి

**అట్లూరు ప్రభాలవార్త నవంబర్ 5**



కేంద్ర స్థాయిలో జనగణనలో కులగణన జరపాలి మహిళలకు కేటాయించిన 33శాతం రిజర్వేషన్లులో బీసీ సబ్ కోట నిర్ణయించలి బీసీలకు చట్టసభల్లో 50శాతం రిజర్వేషన్లు కల్పించాలి కేంద్ర స్థాయిలో రాష్ట్ర అసెంబ్లీలో బీసీలకు మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలి అనే పంచ సూత్రాలను అమలు చేయాలని ఈ రోజు ఉత్తరాంధ్ర జిల్లాల కార్య వర్గ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, అన్నీ జిల్లాల అధ్యక్షులుతో పాటు కడప జిల్లా అధ్యక్షులు బుర్రి రాజ గోపాల్ యాదవ్ పాల్గొని ప్రసంగించారు. సమావేశంలో రాష్ట్ర వ్యాప్తంగా రథయాత్ర బస్సు యాత్రచేయాలని ఉమ్మడి నిర్ణయం తీసుకున్నారు అందుకు అనుగుణంగా రాజగోపాల్ మాట్లాడుతూ జిల్లాలో రథయాత్ర సాగుతున్న సమయంలో జనసమీ కరణకుగానీ ఏర్పాట్లకుగానీ అన్ని తానై చూసుకుని జిల్లాలో జయప్రదం చేస్తానని చెప్పడం జరిగింది అన్నారు.

## పుల్లయ్య మృతికి ఏఐటియుసి నాయకుల ప్రగాఢ సానుభూతి

**మైదుకూరు నవంబర్ 5, ప్రభాతవార్త**



మైదుకూరు మున్సిపాలిటీ కార్యాలయం ఇంజనీరింగ్ విభాగంలో పంపు ఆపరేటర్‌గా పనిచేస్తున్న భూమిరెడ్డి వన్నూరు గారి పుల్లయ్య భౌతిక గాయాన్ని ఏఐటియూసి నాయకులు సందర్శించి ప్రగాఢ సాను భూతి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పుల్లయ్య కుటుం బానికి రావలసిన ఈఎస్ఐ, పీఎఫ్, ఇన్సూరెన్స్‌తో పాటు ప్రభుత్వ రంగంలో రావలసిన అన్నింటిని వెంటనే పరిష్కరిం చాలని పుల్లయ్య కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పి. శ్రీరాములు, ఏఐటీ యూసీ నియోజకవర్గ కార్యదర్శి ఏ.వి. శివరామ్, నాయకులు బీవీ శ్రీనివాసులు, బి.పీరయ్య, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు గవ్వల వెంకట సుబ్బయ్య, పి. వెంకట సుబ్బయ్య, అలీ, సతీష్, సాయి మోహన్, బండి రాజారావు, చొక్కాం శ్రీను, సాయి ప్రసాద్, ప్రతాప్, రాగి నరసింహులు పాల్గొన్నారు.

## శిల్పారామంలో డాన్స్ అదుర్స్

**కడప కార్పొరేషన్, నవంబరు 5, ప్రభాతవార్త:**



కడప శిల్పారామంలో ఆహ్లాదకరమైన వాతావరణంలో చిన్నారులు తమ డాన్స్ ప్రతిభతో సందర్శకుల వీక్షకులను అలరించారు. విస్సా మూవీ పద్మాకర్ ఆధ్వర్యంలో ఆదివారం కడప శిల్పారామంలోని శిల్పకళా వేదికపై కమలాపురానికి చెందిన ఆర్ కే డాన్స్ అకాడమీ చిన్నారులు సినీ, భక్తి, పల్లె జానపద నృత్య ప్రదర్శనలు చేశారు. కార్యక్రమాన్ని శిల్పారామం అధికారి ఎం.మునిరాజు పర్యవేక్షించారు.

## సేవకు మారుపేరు ఆకేపాటి

### ఆకేపాడులో ఆర్థోపెడిక్ వైద్యశిబిరానికి పోటెత్తిన రోగులు

**రాజంపేట అర్బన్, నవంబరు 5 ప్రభాతవార్త**

నిరంతరం పేదల కోసం వైద్యశిబిరాలు ఏర్పాటు చేస్తున్న జడ్‌పి ఛైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి సేవకు మారుపేరు అని రాయచోటి ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి, ఎమ్మెలి ్స సి.రామచంద్రయ్య, రైల్వేకోడూరు ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు పేర్కొన్నారు. ఆదివారం ఆకేపటి ఫౌండేషన్ ట్రస్టు ఆధ్వర్యంలో మెగా ఆర్థోపెడిక్ ఉచిత వైద్యశిబిరాన్ని ఎమ్మెల్యే జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ పేదల కోసం అమర్‌నాథ్‌రెడ్డి తరచూ వైద్యశిబిరాలు ఏర్పాటు చేయడం సామాన్యమైన పని కాదన్నారు. వైద్యులను రప్పించడం, ఏర్పాట్లు చేయడం వేలాదిమందికి వైద్యసేవలు అందేలా చూడడం ఎంతో ఓపికతో కూడుకున్నపని అన్నారు. గతనెలలో కంటివైద్యశిబిరం ద్వారా వందలాది మంది కంటి ఆపరేషన్‌లు చేసి కళ్లలో వెలుగులు నింపిన ఘనత అమర్‌నాథ్‌రెడ్డిది అన్నారు. ఎమ్మెల్సీ సి.రామచంద్రయ్య మాట్లాడుతూ పేదల కోసం నిరంతరం పరితపించే అమర్‌నాథ్‌రెడ్డి ధన్యజీవి అని పేర్కొన్నారు. జడ్‌పి ఛైర్మన్ అమర్‌నాథ్‌రెడ్డి మాట్లాడుతూ పేద ప్రజలకు తమ శక్తి మేరకు తమ చేతనైన మేర వైద్యసేవలు అందించేందుకు ఎన్ని కష్టాలు ఎదురైనా ఓపిగ్గా భరించి సేవలందిస్తా అన్నారు. పేదలకు సేవ చేయడం అదృష్టంగా భావిస్తానన్నారు. సేవలో ఎంతో తృప్తి ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే వేడా మల్లికార్జునరెడ్డి, కడప మేయర్ సురేష్‌బాబు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి, రాష్ట్రనైపుణ్యాభివృద్ధి సంస్థ ఛైర్మన్ కొండూరు అజయ్‌రెడ్డి, జిల్లా వ్యవసాయ సలహామండలి ఛైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి, రాజంపేట మున్సిపల్ ఛైర్మన్ పోలా శ్రీనివాసులరెడ్డి, టిటిడి బోర్డు సభ్యులు యానాదయ్య, చొప్పా ఎల్లారెడ్డి, ఆకేపాటి వేణుగోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

## దివ్యాంగులకు దుప్పట్లు పంపిణీ

**ప్రొద్దుటూరు క్రైం, నవంబరు 5, ప్రభాతవార్త:**



మట్టిమసీదువీధిలో ఆదివారం దస్తుమియా అండ్ సన్స్, షేక్ ఖాదర్ వలీ ఆధ్వర్యంలో గార్మి పండగ సందర్భంగా జెండా చెట్టు వద్ద దర్గా వద్దకు జెండాను మేళ తాళాలతో ఊరేగింపు చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన టీడీపీ ప్రధాన కార్యదర్శి అంజుమన్, ప్రెసిడెంట్ వి.ఎస్.ముక్తియార్ చేతుల మీదుగా దివ్యాంగులకు దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా గార్మీ పండగ నిర్వహించి అన్నదానం చేయడమే కాకుండా ప్రతి మదరసాలలో చదివే విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేయడం హర్షించదగ్గ విషయమన్నారు. దస్తమియా అండ్ సన్స్ షేక్‌ఖాదర్ వలీని ఆ దేవుడు చల్లగా చూడాలని కోరడం జరిగింది. ఆల్ ఆఫ్ యా దివ్యాంగులు సేవా సొసైటీ రాష్ట్ర కన్వీనర్ అఫ్జల్, వై.చలపతిరావు, ఇతరులు, దివ్యాంగులు పాల్గొన్నారు.

## నేడే కలికిరిలో శాంతి ర్యాలీ




**కలికిరి, నవంబరు 5, ప్రభాతవార్త:**

కలికిరి మండల కేంద్రంలో సోమవార ఉదయం 9 గంటలకు పాలస్తీనాకు మద్దతుగా శాంతి ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని జమియత్ ఉల్మా ఏ హింద్ ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి ముస్తఫా హజరత్, జాఫర్ హజరత్‌లు పిలుపునిచ్చారు. ఆదివారం శాంతి ర్యాలీకి సంబంధించి పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ర్యాలీకి అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ ర్యాలీ జమియా మసీదు నుంచి కలికిరి క్రాస్ 4రోడ్ల కూడలి వరకు జరుగుతుందని వారు పేర్కొన్నారు.

## 10 పరీక్షల ఫీజులో పాఠశాలల గోల్‌మాల్

**కడప ఎడ్యుకేషన్, నవంబరు 5, ప్రభాతవార్త:**



రాయలసీమ జిల్లాలో పదో తరగతి పరీక్ష ఫీజును ప్రభుత్వం నిర్ణయించిన ఫీజు కంటే అధికంగా వసూలు చేస్తున్నారని వాటిపై విచారణ జరిపి రాయలసీమ పరిధిలో ఉన్న డీఈవోలు చర్యలు తీసుకోవాలని పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎం.అంకన్న డిమాండ్ చేశారు. నిత్యం కరవు కాటకాలకు నిలయంగా ఉన్న రాయలసీమ జిల్లాలో ఫీజుల దోపిడీనే కాకుండా కార్పొరేట్ ప్రైవేటు పాఠశాలలకు చెందిన యాజమాన్యాలు పరీక్ష ఫీజులు కూడా ఇలా విద్యార్థులు, వారి తల్లిదండ్రుల నుంచి దోపిడీ చేయడం బాధాకరమన్నారు. పదో తరగతి పరీక్ష ఫీజు ప్రభుత్వం నిర్ణయించిన ఫీజు రూ.125 కానీ రాయలసీమ జిల్లాలో కార్పొరేట్, ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు ఒక్కో విద్యార్థితో రూ.1500 నుంచి రూ.2వేలు వసూలు చేస్తున్నారని మండిపడ్డారు. ఇంటర్నేషనల్, టెక్నో, ఈ టెక్నోల పేర్లు పెట్టుకొని వేలాది రూపాయలు వసూలు చేయడం అన్యాయమన్నారు. సంబంధిత అధికారులు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ అన్నమయ్య జిల్లా నాయకుడు స్వరూప్ తేజ, పీడీఎస్‌యూ నగర కార్యదర్శి శ్రీనాథ్‌లు పాల్గొన్నారు.

## సీపీఎం ఆధ్వర్యంలో రాజకీయ విజ్ఞాన శిక్షణా తరగతులు



**బద్వేలు, నవంబర్ 5 ప్రభాతవార్త :**

పట్టణంలోని సుందరయ్య భవనంలో సీపీఎం ఆధ్వర్యంలో ఆదివారం రాజకీయ విజ్ఞాన శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ శిక్షణా తరగతులనుద్దేశించి ఆ పార్టీ జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ మాట్లాడుతూ నేడు దేశంలో, రాష్ట్రంలో ఎన్నికల ఆలోచనలు ప్రజల్లో కదులుతున్నాయని, రాష్ట్రంలోని టీడీపీ, వైసీపీలు కాలగర్భంలో కలిసి పోతాయని ఆయన జోస్యం చెప్పారు. అలాగే పాలన దక్షత, సామర్థ్యం లేని ఈ పార్టీలు బిజెపి ముందు నిలుచున్నాయని 2024 ఎన్నికలలో ప్రభుత్వఆతాను మార్పుచేసే సమయం ప్రజలకు వచ్చిందని పాలక ప్రభుత్వాలలో వ్యక్తిగత స్వార్థపరులు పెద్ద సంఖ్యలో పెరగుతున్నారని అలాగే ఎంపీలు, ఎమ్మెల్యేలు తమ జీతభత్యాలు పెంచుకుంటున్నాని , క్రిమినల్స్‌ను ప్రోత్సహిస్తున్నారని పాలకుల, ప్రజల మధ్య సంబంధాలు నానాటికి పెరిగిపోతున్నాయన్నారు. ప్రజలలో రాజకీయ సామూహిక సార్థ్యం చైతన్యం పెంచే బాధ్యత కమ్యూనిస్టులదే అన్నారు. బ్యాంక్ ఖాతాలు లేని ప్రజలు నేటికి దేశంలో 70 శాతం ఉన్నారన్నారు. 130కోట్ల ప్రజాధనాన్ని బద్వేలు మున్సిపాలిటీ అభివృద్ధికి ఖర్చు చేశారని చెప్పుకుంటున్న ప్రజాప్రతినిధులకు పేదల కాలనీలు కనిపించవా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం సీపీఎం బద్వేలు పట్టణ కార్యదర్శి శ్రీను, కార్యదర్శి వర్గ సభ్యులు బాబు, పట్టణ కమిటి సభ్యులు రాజు, మోక్షమ్మ, అనంతమ్మ, శాఖ కార్యదర్శులు ఖైరున్‌బీ , బాబయ్య, బాలయ్య, సుబ్బరాయుడు, శివ, డీవైఎఫ్ఐ పట్టణ నాయకులు మస్తాన్ షరీఫ్, నాగార్జున పాల్గొన్నారు.

## బట్టలు పంపిణీ చేసిన ఆర్ఆర్



**రామాపురం, నవంబరు 5, ప్రభాతవార్త:**

రాజంపేట టీడీపీ పార్లమెంటు ఉపాధ్యక్షుడు గడికోట భాస్కర్‌రెడ్డి తండ్రి గడికోట ఈశ్వర్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా ఆదివారం సరస్వతిపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన సహాయ సేవా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే, రాయచోటి టీడీపీ ఇన్‌ఛార్జి ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డి పాల్గొని పేద మహిళలకు చీరలు, మగవారికి ప్రోత్సాహకాలు భారీగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భాస్కర్‌రెడ్డి తన తండ్రిని గుర్తు చేసుకుంటూ పేదలకు ప్రజలకు బట్టలు పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. అనంతరం గ్రామంలో బాబుతో నేను, భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాలలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు అనంత పద్మనాభరెడ్డి, అన్నమయ్య, శివయ్య, బాబు, కార్యకర్తలు, అభిమానులు భారీగా పాల్గొన్నారు.

## నాలెడ్జ్ అసెస్మెంట్ ఒలింపియాడ్ పరీక్షలో శ్రీచైతన్య విద్యార్థుల ప్రతిభ



**ప్రొద్దుటూరుఅర్బన్ నవంబర్ 4, ప్రభాతవార్త**

జాతీయస్థాయిలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నాలెడ్జ్ అసెస్మెంట్ (కాట్ )పరీక్షల్లో స్థానిక బొల్లవరం శ్రీ చైతన్య విద్యార్థులు ప్రతిభ చాటారు. బొల్లవరం బ్రాంచ్ నుంచి అత్యధికంగా 248 మంది విద్యార్థులు ఎంపికయ్యారని, వీరిలో మ్యాట్ కి 92 మంది, ప్యాట్ కి 62 మంది, చాట్ కి 94 మంది విద్యార్థులు లెవెల్-2కి ఎంపికయ్యారని ప్రిన్సిపల్ వినోద్‌కుమార్‌గ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన శ్రీ చైతన్య స్కూల్ ఏజీఎం నాగిరెడ్డి మాట్లాడుతూ పిల్లల్లో ఉన్న సబ్జెక్ట్ స్కిల్స్ ఇలాంటి ఒలింపియాడ్ పరీక్షలు వల్ల బయటకు వస్తాయని శ్రీ చైతన్య పాఠశాలలో పాఠ్యాంశా విద్యతోపాటు, పోటీ పరీక్షలకు సంబంధించిన అన్ని అంశాలను అదనంగా శిక్షణ ఇవ్వడంవలన ఈ ఒక్క బ్రాంచ్ నుంచే 248 మంది ఎంపికయ్యారని ఆయన తెలిపారు.ఈ పరీక్షల్లో ప్రతిభను కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సహించిన ఉపాధ్యాయులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ మురళి మరియు ఇన్చార్జులు సుధాకర్ ,నాగేంద్ర, వినయ్ మరియు అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

## గరీబ్ కల్యాణ్ అన్న యోజన పథకాన్ని పొడిగించిన మోదీ



**జమ్మలమడుగు, నవంబరు 5, ప్రభాతవార్త:**

ఆకలితో అలమటించవద్దనే ఉద్దేశంతో ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ అన్న యోజన పథకాన్ని మరో ఐదేళ్లు పొడిగించిన ప్రధాని మోదీకి ధన్యవాదాలు తెలుపుతూ జమ్మలమడుగు పట్టణ ఎస్సీ కాలనీలో బీజేపీ ఎస్సీ మోర్చా మీడియా కన్వీనర్ మేకల ఆంజనేయులు ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు. మేకల ఆంజనేయులు మాట్లాడుతూ ప్రధాని గరీబ్ కల్యాణ్ అన్న యోజన పథకాన్ని మరో ఐదేళ్లు పొడిగించినందుకు బబీజేపీ జమ్మలమడుగు తరుపున మోదీకి ధన్యవాదాలు తెలిపారు. కేంద్రం ఉచిత బియ్యం పంపిణీ చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అందించడంలో పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. ఈ కార్యక్రమంలో బబీజేపీ నాయకులు రాజశేఖర్, బాలస్వామి, అరవింద్, చినన్న, గణేష్, సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

## 11న మాదిగల విశ్వరూప మహాసభను జయప్రదం చేయండి



**జమ్మలమడుగు, నవంబరు 5, ప్రభాతవార్త:**

ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ చట్టబద్దతకై నవంబరు 11న హైదరాబాదులో జరపతలపెట్టిన మాదిగ, మాదిగ ఉపకులాల విశ్వరూప మహాసభను జయప్రదం చేయాలని కోరుతూ ఆదివారం జమ్మలమడుగు స్థానిక ఆర్అండ్‌బీ అతిథి గృహంలో ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దండోరా ప్రచార రథాన్ని ఎంఈఎఫ్ జిల్లా అధ్యక్షులు పిచ్చికె బాబు జెండా ఊపి ప్రారంభించారు. దళిత నాయకులు మేకల ఆంజనేయులు, బుడగ జంగం హక్కుల పోరాట సమితి నాయకులు నల్లప్ప తదితరులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సభకు భారత ప్రధాని మోదీ ముఖ్య అతిథిగా హాజరై వర్గీకరణకు అనుకూల ప్రకటన చేస్తారని చెప్పారు. జమ్మలమడుగు నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో భారీగా వాహనాలు ఏర్పాటు చేస్తున్నందున ప్రతి ఒక్కరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఈఎఫ్ నియోజకవర్గ అధ్యక్షులు బాల ఓబయ్య, ప్రధాన కార్యదర్శి గురుస్వామి, ఓబులేసు, కొండయ్య, నియోజకవర్గ ఇన్‌ఛార్జి చిన్నయ్య, జిల్లా నాయకులు నరసింహులు, చంద్రకుమార్, బొంతల ఓబులేసు, వీహెచ్‌పీఎస్ నియోజకవర్గం అధ్యక్షులు రవీంద్ర, మైలవరం మండలం నాయకులు నాగన్న, నాగరాజు, జమ్మలమడుగు మండలం నాయకులు రవికుమార్, రాజు, చందు పాల్గొన్నారు.

## మాదిగల విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలి



**కడప వైద్యవిభాగం, నవంబరు 5, ప్రభాతవార్త:**

కడప జిల్లా వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఆదివారం ప్రెస్‌క్లబ్ నందు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నవంబరు 11న హైదరాబాదులో జరిగే మాదిగల విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి కరపత్రాన్ని ఆవిష్కరించడం జరిగింది. ఏపీ వ్యాప్తంగా వృద్ధులు ఆసరా పింఛన్‌దారులందరూ తరలిరావాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి జాతీయ కోర్ కమిటీ కోఛైర్మన్ అందే రాంబాబు పిలుపునిచ్చారు. వీహెచ్‌పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ చిరకాల స్వప్నమైన ఎస్సీ వర్గీకరణ కోసం జరిగే అంతిమ యుద్ధంలో లక్షలాదిగా వికలాంగులు పాల్గొనాలని ఏపీ రాష్ట్ర అధ్యక్షులు అన్నం చిన్న సుబ్బయ్య యాదవ్, ఎస్‌బీ సుబ్బారావు, బి.రెడ్డయ్య, తిరుపతి నియోజకవర్గ ఇన్‌ఛార్జి నగర అధ్యక్షులు ప్రసాద్, అంజి, ఓబయ్య, ఆరీఫుల్లా, రాజయ్య, ఎమ్మెస్‌పీ కడప ఇన్‌ఛార్జి కె.మాతయ్య బాబు, కమలాపురం ఇన్‌ఛార్జి నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి ఇన్‌ఛార్జ్‌గా ప్రవీణ్ రాకతోనే శాంతి భద్రతలకు విఘాతం

– కౌన్సిలర్ భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి

ప్రొద్దుటూరు నవంబర్ 5ప్రభాతవార్త:



ప్రొద్దుటూరు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జిగా జీవి ప్రవీణ్ కుమార్ రెడ్డి రాకతోనే ప్రశాంత వాతావరణంలో ఉన్న ప్రొద్దుటూరులో శాంతి భద్రతలు కరువై అశాంతి నెలకొందని కౌన్సిలర్ భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి విమర్శించారు ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ టిడిపి ఇన్చార్జిగా జీవి ప్రవీణ్ కుమార్ రెడ్డి ఈనాడు ప్రజా సమస్యలపై పోరాటం చేయకపోగా విలేకరుల సమావేశాలలో ఇష్టమొ చ్చిన రీతిలో వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు. తెలుగుదేశం పార్టీలో ఎంతోమంది నాయకులు గతంలో ఉన్నారని వారు ఎన్నడూ ఇలాంటి వ్యక్తిగత వ్యాఖ్యలు చేయలేదని, పట్టణంలో ఇలాంటి పరిస్థితులకు తావు లేదని కేవలం ప్రవీణ్ కుమార్ రెడ్డి టిడిపి ఇన్చార్జి గా రాకతోనే ప్రారంభమయ్యాయని విమర్శించారు. బెనర్జీ పై హత్యాయత్నం లో ప్రవీణ్ కుట్ర లేదని నిరూపించుకునేందుకు పోలీసు విచారణ హాజరై నిర్దోషిగా నిరూపించుకోవాల్సింది పోయి ఇంతవరకు రాకపోవడంతో ప్రజలు దోషిగానే పరిగణిస్తారని తెలిపారు ఇకనైనా పోలీస్ విచారణలో పాల్గొని దోషిత్వాన్ని నిరూపించుకోవాలని ఆయన కోరారు.

## సిఎంఆర్ఎఫ్ప చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే రాచమల్లు

ప్రొద్దుటూరు, నవంబర్ 5ప్రభాతవార్త:



ప్రొద్దుటూరు నియోజ కవర్గంలోని ఐదు మంది లబ్దిదా రుల కు 10 లక్షల రూపాయల సీఎం సహాయనిధి ద్వారా మంజూ రైన చెక్కులను ఆదివారం స్థానిక రోడ్లు భవనాల శాఖ అతిథి గృహ ఆవరణలోఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రొద్దుటూరు నియోజకవర్గంలో అనేకమంది అనారోగ్యంతో చికిత్స పొందిన లబ్దిదారులకు సీఎం సహాయ నిధి ద్వారా సుమారు 6 కోట్ల రూపాయల నిధులు మంజూర య్యాయన్నారు. సీఎం సహాయనిది ప్రజలకు ఒక వరమని డాక్టర్ వైయస్సార్ పాలనలో ప్రజలకు ఎంతో ఉపయోగపడిందన్నారు తనయుడు జగన్మోహన్ రెడ్డి పాలనలో మరింత మెరుగుపరిచి ఎంతోమంది అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందిన లబ్దిదారులకు ఊరటనిచ్చిందన్నారు. డాక్టర్ వైయస్సార్ ఆరోగ్యశ్రీ ద్వారానే కాకుండా సీఎం సహాయ నిధి ద్వారా ప్రజలకు ఆర్థిక వెసులుబాటు కలుగుతుందన్నారు. గత చంద్రబాబు పాలనలో సీఎం సహాయనిధి ద్వారా ఎలాంటి మేలు జరగలేదన్నారు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మనసున్న నాయకుడు కాబట్టి పేద ప్రజలు ఆరోగ్యంతో బాధపడుతూ డబ్బులు లేని కారణంగా ఎవ్వరూ చనిపోకూడదన్న భావనతో పాలన కొనసాగిస్తున్నారు. ఈ సమావేశంలో వైసిపి రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి రాయలసీమ పోలీస్ కంప్లైంట్ అథారిటీ సభ్యులు కాకర్ల నాగ శేషారెడ్డి కౌన్సిలర్లు వరికూటి ఓబులరెడ్డి భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి మండల కన్వీనర్ మార్తల ఓబుల రెడ్డి వైసిపి జిల్లా అధికార ప్రతినిధి పగిడాల దస్తగిరి ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి సుధాకర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## మద్యం, ఇసుక అవినీతిపై విచారణ జరిపించాలి

– జగన్, విజయ సాయిరెడ్డిలు బెయిలలరద్దు చర్యలు తీసుకోవాలి

– హైకోర్టుకు విజ్ఞప్తి చేసిన బిజెపి నియోజకవర్గ కన్వీనర్ గొర్రె శ్రీనివాసులు

ప్రొద్దుటూరు, నవంబర్ 5ప్రభాతవార్త:



రాష్ట్రంలో మద్యం ఇసుక అవినీతిపై వైసిపి ప్రభుత్వాన్ని కేంద్ర దర్యాప్తు సంస్థలతో విచారణ జరిపించి తగు చర్యలు తీసుకోవాలని ప్రొద్దుటూరు నియోజకవర్గం బిజెపి కన్వీనర్ గొర్రె శ్రీనివాసులు రాష్ట్ర హైకోర్టుకు విజ్ఞప్తి చేశారు. ఆదివారం స్థానిక బిజెపి కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు రాష్ట్ర ప్రభుత్వ అవినీతిపై గత పది సంవత్సరాలుగా బెయిల్ పై తిరుగుతూ కోర్టు నిబంధనలు ఉల్లంఘించిన విజయసాయిరెడ్డి జగన్ రద్దు చేయాలని రాష్ట్ర హైకోర్టుకు లేఖ ద్వారా విజ్ఞప్తి చేశామన్నారు. రాష్ట్ర బిజెపి అధ్యక్షులు దగ్గుబాటి పురందరేశ్వరి రాష్ట్రంలోని మద్యం ఇసుక అక్రమాలు అవినీతిపై కేంద్ర ప్రభుత్వ దర్యాప్తు సంస్థలతో విచారణ జరిపించాలని సుప్రీంకోర్టు న్యాయమూర్తికి ద్వారా విజ్ఞప్తి చేసిన సంగతిని గుర్తు చేశారు. 11 చారి షీట్లు కలిగిన విజయసాయిరెడ్డికి సిబిఐ కోర్టు హైదరాబాద్ విడిచి వెళ్లి బయటకు వెళ్ళకూడదు అన్న నిబంధనలతో కూడిన బయలు మంజూరు చేసినా కోర్టు నిబంధనలను ఉల్లంఘిస్తూ యదేచ్ఛగా తిరుగుతున్నారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం మద్య నిషేధం పేరుతో జే బ్రాండ్స్ మద్యాన్ని విక్రయిస్తూ వారి మరణాలకు కారణమవుతుందన్నారు. రాష్ట్రంలో జేబ్రాండ్స్ మద్యం తాగిన వారు సుమారు 30 వేల మందికి పైగా మరణించారని తెలిపారు. అందులో వైసిపి కార్యకర్తలే 15వేల మంది ఉన్నారని గుర్తు చేశారు. రాష్ట్రంలోనే కాకుండా ఢిల్లీలో విజయ్ సాయి రెడ్డి బినామీ పేర్లతో 54 లిక్కర్ మాల్ లు దక్కించుకొని జే బ్రాండ్స్ విక్రయించే ప్రయత్నం చేశారన్నారు అదేవిధంగా వివేకానంద రెడ్డి హత్య కేసులో అవినాష్ రెడ్డి అరెస్టు ను అడ్డుకొని సిబిఐ లాంటి వ్యవస్థను వెనక్కు పంపారన్నారు. ఇలాంటి నాయకులపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తూ హైకోర్టు న్యాయమూర్తికి లేఖ రాశామన్నారు. ఈ సమావేశంలో బిజెపి జిల్లా కార్యదర్శి సుబ్రహ్మణ్యం ప్రొద్దుటూరు మండల కార్యదర్శి సంజీవ కుమార్ లు పాల్గొన్నారు.

## 26న జార్జ్‌క్లబ్‌లో కంగువూ టోర్నమెంట్

– ప్రొద్దుటూరు, నవంబర్ 5 ప్రభాతవార్త:



ఈ నెల 26న స్థానిక టిబి రోడ్డు లోని జార్జ్ క్లబ్ లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జేకెడి కుంగుఫు, కరాటే డూ టోర్నమెంట్ నిర్వహిస్తున్నామని జార్జ్ క్లబ్ ప్రెసిడెంట్ బాలగంగిరెడ్డి తెలిపారు. ఆదివారం ఈ విషయమై ఆయన జార్జ్ క్లబ్ సభ్యులతో కలిసి పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టోర్నమెంట్ ఇంచార్జ్, మాస్టర్ సుశీల్ మాట్లాడుతూ ఉత్సాహవంతులైన క్రీడాకారులు ఈ టోర్నమెంట్ లో పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జార్జ్ క్లబ్ ప్రెసిడెంట్ బాల గంగిరెడ్డి, సెక్రటరీ గంగిరెడ్డి, డిప్యూటీ డిఈఓ రాజగోపాల్ రెడ్డి, జార్జ్ క్లబ్ మెంబర్ శివారెడ్డి, ప్రభుత్వ పిఈటి రవి కార్యక్రమానికి అనుమతించడం ఆనందకంమన్నారు

## రాష్ట్ర వాల్మీకి యువజన అధ్యక్షులుగా శ్రీనివాసులు

రామసముద్రం, నవంబర్ 5 ప్రభాతవార్త :



మండలంలోని టేకుపల్లె గ్రామానికి చెందిన శ్రీనివాసులు వాల్మీకి ధర్మ సమాజ్ రాష్ట్ర వాల్మీకి యువజన అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. మండలంలో వాల్మీకి జయంతి కార్యక్రమంలో పాల్గొని విగ్రహానికి పూలమాలలు వేసి మహర్షి చిత్రపటానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వాల్మీకులు కలసికట్టుగా ఐక్యమత్యంగా పనిచేసి ఎస్‌టిని సాధించుకోవాల న్నారు. కులసంఘాల్లో 15ఏళ్ళుగా పనిచేశానని ఇది గుర్తించిన సంఘం రాష్ట్ర నాయకులు గుర్తించి ఏపి యువజన విభాగ అధ్యక్షులుగా ఎంపిక చేశారన్నారు. నాపై నమ్మకంగా ఉంచి ఈ పదవిని నాకు కట్టబెట్టారని తెలిపారు. ఇందుకు వాల్మీకుల కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. చెంబుకూరు బస్టాండులోని వాల్మీకి మహర్షి విగ్రహ ఏర్పాటుకు కూడా కృషి చేస్తానన్నారు.

## పట్టుదలతో కష్టపడి చదివితేనే కోరుకున్న లక్ష్యం సాధ్యం

– రాష్ట్ర బిసి నాయకులు చల్లా రాజగోపాల్ యాదవ్

ప్రొద్దుటూరు నవంబర్ 5 ప్రభాతవార్త:



ప్రతి విద్యార్థి నిరంతరం పట్టుదలతో కష్టపడి చదివితేనే తాను కోరుకున్న లక్ష్యం సిద్ధిస్తుందని సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు , శ్రీకృష్ణాలయ యాదవ సేవా కమిటీ అధ్యక్షులు చల్లా రాజగోపాల్ పేర్కొన్నారు. ఆదివారం స్థానిక సిద్దార్థ ఇన్స్టిట్యూట్ ఆధ్వర్యంలో నిర్వహించిన మిషన్ స్టేట్ ఫస్ట్ ర్యాంకు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి ప్రతి విద్యార్థి కష్టపడి చదువుతూ శిక్షణ నిచ్చే గురువుల సూచనలు పాటిస్తూ పోటీ పరీక్షలను ఎదుర్కోవాలని సూచించారు. మీరు పట్టుదలతో కష్టపడి చదివి పాల్గొన్న పోటీ పరీక్షలలో ఎంతటి విజయన్నైనా అందుకుంటారన్నారు. మీరు సాధించే విజయాల ద్వారా ఇన్స్టిట్యూట్ కు మంచి పేరు వస్తుందన్నారు. త్వరలో రాష్ట్రంలో గ్రూప్ 2 నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉందని గ్రూప్ టు పోటీ పరీక్షలలో పాల్గొని అందరూ మంచి ర్యాంకు సాధించాలని ఆకాంక్షించారు. పోటీ పరీక్షలలో పాల్గొనే విద్యార్థులను ప్రోత్సహించేందుకు సిద్ధార్థ ఇన్స్టిట్యూట్ నిర్వాహకులు గ్రూప్2 లో ఫస్ట్ ర్యాంకు సాధిస్తే రూ.1.16 లక్షలు, జోన్ పరిధిలో ఫస్ట్ ర్యాంకు సాధిస్తే రూ.50,116 బహుమతిగా ప్రకటించడం అభినందనీయమన్నారు. ఈ రెండు ర్యాంకులు మన ఇనిస్టిట్యూట్ కే ఆకాంక్షించారు. నాకోడలు పావని కూడా గ్రూప్ వన్ పరీక్షలలో 8వ ర్యాంకు సాధించి డీఎస్పీ ఉద్యోగాన్ని సాధించిందన్నారు. ఆమెను కూడా ఇన్స్టిట్యూట్ కి పిలిపించి గ్రూప్స్ ఎలా సాధించాలో సలహాలు సూచనలు ఇప్పిస్తానన్నారు. పేద విద్యార్థులను ప్రోత్సహించే దిశగా కొంతమంది ఇంటర్మీడియట్ విద్యార్థులను చదివిస్తున్నానని, వారు కూడా కష్టపడి చదివి భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని కోరారు. భవిష్యత్తులో తాను కూడా పేద విద్యార్థులకు ఉపయోగపడేలా ఇలాంటి ఇన్స్టిట్యూట్ ఒకటి నడపాలన్న ఆలోచన ఉందన్నారు. మీరు కూడా మంచిర్యాంకులుతో సాధించి ఉన్నత శిఖరాలకు చేరుకొని పది మందికి సాయం చేసే ఆలోచన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దార్థ్ ఫౌండేషన్ అధ్యక్షులు సిద్దార్థ యాదవ్, సంజీవరాయుడు యాదవ్, చంద్రబాబు, మూరబోయిన శ్రీనివాసులు యాదవ్, టైలర్ ప్రసాద్, నేలటూరు దస్తగిరి బాషా, రామయ్య గౌడ్, ఈశ్వర్ రెడ్డిలు పాల్గొన్నారు.

## జనంలోకి జనసేన

మదనపల్లె, నవంబర్ 5 ప్రభాతవార్త :



మదనపల్లె రూరల్ మండలం నక్కదిన్నెతాండ, పప్పిరెడ్డిగారిపల్లెలో ఆదివారం జంగాలగౌతం ఆధ్వర్యంలో జనంలోకి జనసేన అన్న కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాయలసీమ కోకన్వీనర్ గంగారపు రాందాస్ చౌదరి పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చేప దుతున్న వ్యతిరేక విధనాలను అవలంభిస్తున్నారని రాబోయే ఎన్నికల్లో జనసేన గెలిపించాలని తెలిపారు. ముఖ్యమంత్రి జగన్ జనసేన అధినేత పవన్‌కళ్యాణ్‌ను ప్యాకేజీస్టార్ అని అంటారు కాని నిజమైన ప్యాకేజి స్టార్ మీ పార్టీయేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో జంగాల శివరామ్, గండికోట లేకేష్, అడపా సురేం ద్ర, సనాఉల్లా, నాయని జగదీష్, గ్రానైట్‌బాబు, చంద్రశేఖర్, కల్లూరు లక్ష్మీనారా యణ, చందు, చంద్రమోహన్, రెడ్డమ్మ, ఆదినారాయణ, సల్మాన్‌కాన్, జంగాల బండిచరణ్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## విజయవాడలో జరిగే మహాధర్నాకు తరలిరండి

ఏఐటియుసి నాయకులు పిలుపు

మదనపల్లె, నవంబర్ 5 ప్రభాతవార్త:



ఈనెల 27, 28న విజయవాడలో జరిగే మహాధర్నాకు కార్మికులు తరలివచ్చి విజయవంతం చేయాలని ఏఐటియుసి, సిఐటియుసి నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న కార్మిక, కర్షక, రైతాంగ, సామాన్య ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈనెల 27, 28వ తేదీల్లో విజయవాడదలో నిర్వహించే మహాధర్నాను విజయవంతం చేయాలన్నారు. ఆదివారం ఎస్టీయూకార్యాల యంలో రైతు సంఘాల ఆధ్వర్యంలో ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ వారు ఈనెలలో జరిగే మహాదర్నాను కార్మికుల సమస్యలపై నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్మికులకు కనీస వేతనం నరూ.26వేలు ఇవ్వాలని, నూతన పెన్షన్ పద్ధతి రద్దుచేసి, మునుపటి పెన్షన్ పథకాన్ని పునరుద్దరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నరసింహులు, శ్రీనివాసులు, లీలావతి, రామాంజులు, వంగిమళ్ళ రాంగారెరెడ్డి, ప్రబాకర్‌రెడ్డి, ఈశ్వరమ్మ, క్రిష్ణవేణి, అలివేలమ్మ పాల్గొన్నారు.

## గ్రామ జ్యోతి సొసైటి సుభద్ర ఆధ్వర్యంలో వాక్‌ఫర్ ఫ్రీడమ్

మదనపల్లె, నవంబర్ 5 ప్రభాతవార్త :



వెలుగుస్కూల్ నందు గ్రామ జ్యోతి సొసైటి సుభద్ర ఆధ్వర్యంలో వాక్‌ఫర్ ఫ్రీడమ్ ప్రోగ్రాంను నిర్వహించారు. ఆదివారం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా న్యాయమూర్తి అబ్రహం హాజరయ్యారు. ఈ ప్రోగ్రాంకు ఇతర రాష్ట్రాల నుంచి స్వచ్చంద సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు. మానవ అక్రమవాహన సంనబంధించి నాలుగు నెలలుగా అనేక కార్యక్రమాలు నిర్వహించిన మహిళలు,, పిల్లలకు వికలాంగులకు ట్రాన్స్ జెండర్స్‌కు అవగాహన కల్పించారు. వారికి సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. స్వచ్ఛందంగా అనేక కార్యక్రమాలను నిర్వహించిన స్వచ్ఛంద సంస్థలను గౌరవించడం ఇది నాబాధ్యతగా స్వీకిరించడం జరిగిందన్నారు. జిల్లా జడ్జి అబ్రహం సహాయ జహకారాలు అందించిన వెలుగు ఉదయ్‌మోహన్‌రెడ్డి, భాగ్యలక్ష్మిలకు ప్రత్యే అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెలుగుస్కూల్ యాజమాన్యం, స్వచ్ఛందసంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉచిత వైద్యశిబిరంకు విశేషస్పందన




మదనపల్లెక్రైం, నవంబర్ 5 ప్రభాతవార్త :

మదనపల్లెలోని హోసన్న గోస్పెల్ మిషన్ ఆసుప్రతి ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక చర్చ్ ముందర ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ వైద్యశిబిరం హోసన్న మిషన్ సంస్థ ప్రెసిడెంట్ ప్రేమ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ ఉచిత వైద్యశిబిరంకు ముఖ్య అతిధిగా మున్సిపల్ ఛైర్‌పర్సన్ మనూజారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ శిబిరంలో ఎముకలు, బిపి, షుగర్, జనరల్ చెకప్‌లు నిర్వహించుకొని ప్రతి ఒక్కరూ ఆరోగ్యవంతులుగా ఉండాలని సూచించారు. ఈ శిబిరంలో 300మంది పాల్గొని మెడికల్ క్యాంపులో ఉచితంగా మందులను పంపారు. ఈ క్యాంపులో డాక్టర్లు పాల్గొన్నారు.

## పురందేశ్వరిని విమర్శించే అర్హత సుబ్బారెడ్డికి లేదు

మదనపల్లెక్రైం, నవంబర్ 5 ప్రభాతవార్త :




బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరిని విమర్శించే అర్హత పార్టీ నుంచి సస్పెండ్ అయిన సుబ్బారెడ్డికి లేదని ఆపార్టీ నాయకులు స్పష్టం చేశారు. సుబ్బారెడ్డిపై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో బిజెపి ఇటీవల ఆయనను సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. అయితే ఆయన పురందేశ్వరిపై అసత్య ఆరోపణలు చేయడంతో పార్టీ నేతలు కండించారు. ఆదివారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో నేతలు మాట్లాడుతూ పురందేశ్వరిని విమర్శించే అర్హత సుబ్బారెడ్డికి లేదని స్పష్టం చేవారు. మదనపల్లెలో గ్రూపు రాజకీయాలు చేస్తూ పార్టీ ప్రతిష్టను దిగజారుస్తుండడంతో అధిష్టానం ఆయనను సస్పెండ్ చేసిందని వివరించారు. ఇందులో ఎవరి ప్రమేయం లేదన్నారు. కష్టపడి వారికి గుర్తింపు ఇవ్వడమే బిజెపి ముఖ్య ఉద్దేశమన్నారు. తల్లిలాంటి పార్టీని హేళన చేసి మాట్లాడడం పురందేవ్వరీపై ఆరోపణలు చేయడం మానుకోవాలని సూచించారు. గ్రూపు రాజకీయాలను ప్రోత్సహిస్తున్న సుబ్బారెడ్డిపై అధిష్టానం క్రమశిక్షణా చర్యలు తీసుకొందని వారు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు పిల్లస్వామి నాయక్, వేణుగోపాల్, కోసూరి భవానీ, శబరి, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి ఉత్సవాలు



రామసముద్రం, నవంబర్ 5 ప్రభాతవార్త :

రామసముద్రం మండలంలో వైభవంగా వాల్మీకి మహార్షి ఉత్సవం వైభవంగా జరిగింది. వాల్మీకి మండల యువనాయకులు దొడ్డిపల్లె ఆనంద ఆధ్వర్యంలో ఈ జయంతి ఉత్సవాలు జరిగాయి. ఆదివారం వాల్మీకి విగ్రహానికి అభిషేకాలు నిర్వహించి పలురకాల పుష్పాలు అలంకరణ చేసి ప్రత్యేక రథంలో పురవీధుల్లో ఊరేగింపు చేశారు. ఈ జయంతి ఉత్సవాలకు కర్నాటక నుంచి వచ్చి విజయవంతం చేశారు. ఈ ఉత్సవాల్లో డాక్టర్ బి.అంబేద్కర్ విగ్రహానికి వాల్మీకి మండల నాయకులు, ఎస్ఐ పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమానికి టేకుపల్లె శ్రీనివాసులు, జడ్పిటిసి సిహెచ్ రామచంద్రారెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షులు కేశరెడ్డి, వైసిపి సీనియర్ నాయకులు భాస్కర్‌గౌడు, కొండూరు క్రిష్ణారెడ్డి, మండల కన్వీనర్ నందకిషోర్‌రెడ్డి, సుబ్బారెడ్డి, ఎంపిటిసి రెడ్డప్ప, సుభాష్‌చంద్ర, ఆర్‌బికే ఛైర్మెన్ క్రిష్ణమూర్తి, రాజన్న, చంద్రశేఖర్‌రెడ్డి, ఆజాద్, శ్రీనివాసులు, రమణ, నాగరాజు, రాధారెడ్డి, ఉదయ్‌శంకర్‌రెడ్డి, కనగాని గెవున్న, చంద్ర, ఈశ్వర్‌రెడ్డి, కత్తి వాలెప్ప, బసప్ప, కేశవ నరసింహులు, శ్రీనివాసులు కొమ్ము నారాయణస్వామి, అంబరీష్ తదితరులు పాల్గొన్నారు.

## బి.కొత్తకోటలో ఓటర్ లిస్టు వెరిఫికేషన్

బి.కొత్తకోట, నవంబర్ 5 ప్రభాతవార్త:



బి.కొత్తకోటలో ఆదివారం ఓటర్‌లిస్టు వెరిఫికేషన్ స్థానిక బాలికల హైస్కూల్‌లో ఆర్‌ఐ బాలాజీ ఆధ్వర్యంలో నిర్వహించారు. బూత్‌నెంబర్లు 161నుంచి 165 వరకు బూతులలో ఓటర్‌లిస్టును వెరిఫికేషన్ చేశారు. బూత్‌లెవల్ అధికారులు విఆర్‌ఓలు అశోక్, హైదర్, టిడిపి బూత్ కన్వీనర్లు చాకనరాజు, కుదుం శరత్, చావిడి లోకేష్‌బాబులు పాల్గొన్నారు. ఈఓటర్ వెరిపికేషన్‌లో తొలగింపులు, మార్పులు, చేర్పులకు చేసుకోవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి ప్రభుత్వంలో దళితులకు అన్ని అవమానాలే

– సురేంద్రబాబు

బి.కొత్తకోట, నవంబర్ 5 ప్రభాతవార్త :



వైసిపి ప్రభుత్వంలో రాష్ట్రంలో దళితులపై జరుగుతున్న దాడిని ఖండిస్తూ బి.కొత్తకోటలో స్థానిక అంబేద్కర్ విగ్రహం ముందు ఆదివారం నిరసన చేపట్టారు. వైపిసి ప్రభుత్వంలో కాంద్రు శ్యామ్‌కుమార్ అనే దళితునిపై ఇటీవల వైసిపి నాయకులు వికృత చేష్టలు వైకాపా పాలకులకు అద్దంపడుతున్నాయని తెలిపారు. జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి దళితులపై దాడులు జరుగుతున్నాయన్నారు. టిడిపి ఎస్‌సి సెల్ విభాగం ఆందోళనలు కూడా చేపట్టింది. వైసిపి ప్రభుత్వాన్ని ప్రశ్నించే దళితులపై దాడిచేస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. నియోజకవర్గ ఎస్‌సిసెల్ అధ్యక్షులు సురేంద్రబాబు మాట్లాడుతూ వైపాకాలో ఇప్పటి వరకు ఆరువేలకు పైగా దాడులు దళితులపై చేశారన్నారు. ఈ కార్యక్రమంలనో మాజీ జడ్పిటిసి ఈశ్వరప్ప, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు భవాని వెంకటేష్,న పలక రవి, జనసేన మండల కన్వీనర్ రామానుజులు, పలక శీనూ, గౌతం, రాజు, నాని, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత మెగా వైద్యశిబిరం విజయవంతం

రామసముద్రం, నవంబర్ 5 ప్రభాతవార్త :



రామసముద్రం మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయ ఆవరణలో ఉచిత మెగా వైద్యశిబిరం ఆదివారం రమాదేవి వైద్యశాల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ మెడికల్ క్యాంపులో కీళ్ళనొప్పులు, గుండెకి సంబందించిన వ్యాధులకు, కిడ్నీ సమస్యలు కలిగిన వారికి మహిళలు పలు ఆరోగ్య సమస్యలతో బాదపడుతున్న వారికి డాక్టర్లు పలు రకాల పరీక్షలు నిర్వహించారు. మా ఆసుపత్రి తరపున ఉచిత వైద్య అందించి ఉచితంగా మందులు కూడా పంపిణీ చేయడం జరిగిందన్నారు. అపరేషన్ అవసరమున్న వారికి వైద్యశాలలో ఆరోగ్యశ్రీ పథకంచే ఉచితంగా ఆపరేషన్లు నిర్వహిస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో మేనేజింగ్ డైరెక్టర్ యల్లయ్య, డాక్టర్లు పాల్గొన్నారు.

## బి.కొత్తకోటలో వృద్దునిపై దాడి

బి.కొత్తకోట, నవంబర్ 5 ప్రభాతవార్త :



అన్నమయ్యజిల్లా తంబళ్ళపల్లె నియోజకవర్గం బి.కొత్తకోటలోని కోటావూరుకు చెందిన ఓ వృద్దినిపై ప్రత్యర్థులు దాడిచేసి గాయపరిచారు. ఈ దాడి చేసిన ఘటనపై వివరాలి లావున్నాయి. మండలంలోని కోటావూరుకు చెందిన రమణయ్యన(61) తన కుమారిడితో పక్కనే ఉన్న ఓవ్యక్తి కుమార్తె వెళ్ళిపోయింది. దీంతో ఈఘటనకు ఎలాంటి సంబంధం లేని రమణయ్యపై అమ్మాయి తండ్రి, మరో కొందరు మూకుమ్మడిగా దాడిచేసి తీవ్రంగా గాయపరిచారు. బాధితున్ని మదనపల్లె జిల్లా ఆసుపత్రికి తరలించారు.

## ఓటర్ల నమోదుకు దరఖాస్తుల వెల్లువ

పీలేరు, నవంబరు 5 ప్రభాతవార్తః



మండలంలో 72 పోలింగ్ కేంద్రాలలో ఓటరు నమోదుకు దరఖాస్తులు వెల్లవెత్తాయి . ఓటరుజాబితా వెలువడిన సందర్భంలో మార్పులు చేర్పులు ఓటరు నమోదుకు ప్రభుత్వం అవకాశాన్ని కల్పించారు. ఈ సందర్భంగా శనివారం నిర్వహించిన ప్రత్యేక డ్రైవ్‌లో మండల వ్యాప్తంగా 10 మంది డబుల్ ఎంట్రీలు, మరణించినవారు ఉండగా 23, 36 మంది మార్పులు చేర్పులకు దరఖాస్తులు చేసుకున్నారు. ఓటరుగా మొదటిసారిగా ఓటరుగా నమోదు కావడానికి మండ లంలో 114 మంది దరఖాస్తులు చేసుకున్నట్లు డిటి. సుబ్రమణ్యం తెలిపారు. ఈకార్యక్రమాన్ని తహాశీల్దారు ధనుంజయులు మండల వ్యాప్తంగా పలు కేంద్రాలలో తనిఖీలు నిర్వహించారు.

## డ్రైనేజీ క్లీనింగ్ సమస్య పరిష్కారం

పీలేరు, నవంబరు 05 ప్రభాతవార్తః

స్థానిక కోటపల్లె మార్గంలో డ్రైనేజీ బ్లాక్ అయి రోడ్డుపైకి డ్రైనేజీ నీరు రావడంతో ప్రజలకు ఇబ్బంది పడుతుండటంతో ఆదివారం స్పందించిన సర్పంచి షేక్ జీనత్‌షఫీ , శానిటరీ ఇన్స్‌పెక్టర్ రవి, రెండవ సచివాలయం కన్వీనర్ నూతనంగా ఎన్నికైనటువంటి కాటయ్య ల ఆధ్వర్యంలో పీలేరు గ్రామ పంచాయతీ సిబ్బంది డ్రైనేజీని జేసీబీతో శుభ్రపరచడంతోడ్రైనేజీ సమస్య తీరిందిని ప్రజలు సంతప్తి వ్యక్తం చేశారు.

## వైసీపీకి దళితులు బుద్ధి చెప్పాలి

పీలేరు, నవంబరు 5 ప్రభాతవార్తః



వైసీపి ప్రభుత్వానికి దళితులు బుద్దిచెప్పే సమయం ఆసన్నమైందని పీలేరు నియోజకవర్గ తెదేపా ఎస్సీ సెల్ అధ్యక్షులు అగస్టీశ్వర్ అన్నారు. ఎన్టీఆర్ జిల్లా కంచికచెర్లలో దళితయువకుడు శ్యామ్ కుమార్‌పై అగ్రవర్ణాల వారు విచక్షణా రహితంగా దాడిచేయడం పట్ల స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద ఆదివారం ఉదయం నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ దళిత యువకున్ని నాలుగు గంటలపాటు వాహనంలో తిప్పుతూ చిత్రహింసలకు గురిచేశారన్నారు. ఈప్రభుత్వంలో దళితులపై దాడులు అధికమైనా సంబంధిత అధికారులు ఏమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికే ప్రభుత్వ దళిత పథకాలను పూర్తిగా నిర్వీర్యం చేసిందన్నారు. విదేశీ విద్య పథకాన్ని తుం గలో తొక్కేసిందని తెలిపారు. దళితులపై జరుగుతున్న దమనకాండ ఇలాగే కొనసాగితే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని ఇక భారత రాజ్యాంగం పట్లవైసీపీ ప్రభుత్వానికి విలువ ఏమున్నట్లు అని ప్రశ్నించారు. వీటన్నింటిని దష్టిలో ఉంచు కుని దళిత సోదరులంతా వచ్చే ఎన్నికల్లో చంద్రబాబు సీఎం కావాలని, పీలేరు ఎమ్మెల్యేగా నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి గెలుపొందేలా సమిష్టికృషితో పోరాడాలన్నారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్ వర్మ, మాలతి, అశోక్‌కుమార్, గోపి, రెడ్డి, రమణ,రాంబాబు ఆంజ మ్మ శ్రీనివాసులు పాల్గొన్నారు.

## సామాజిక సాధికారత బస్సు యాత్రను విమర్శించేస్థాయి తెదేపా నాయకులకు లేదు

పీలేరు, నవంబరు 05 ప్రభాతవార్తః



వైకాపా చేపట్టిన సామాజిక బస్సు యాత్రను విమర్శించిన తెదేపా నాయకులు ఒక్కసారి ఆత్మవిమర్శ చేసుకోవాలని గత తెదేపా ప్రభుత్వంలో ఎస్సీ, ఎస్టీ , బీసీ, మైనారిటీ వర్గాల కు అందిన సహాయం శూన్యం, జగన్‌మో హన్‌రెడ్డి ప్రభుత్వ హయాంలో ఎస్సీ, ఎస్టీలకు సముచిత స్థానం కల్పిస్తూ గత ప్రభుత్వాల కంటే ఎక్కువగా మంత్రి పదవులు కల్పించారు. గతంలో మైనారి టీలకు ప్రభుత్వం దిగేవరకు ఒక్క మంత్రి పదవి కూడా ఇవ్వలేదు, గత ప్రభుత్వంలో ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా నెరవేర్చని చంద్రబాబు ఎక్కడ, ఈప్రభుత్వంలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చిన జగన్‌మోహన్‌రెడ్డి ఎక్కడ యాత్రల పేరుతో ప్రజల్లో తిరిగి అల్లర్లు సష్టించి ప్రజాస్వామ్యాన్ని కాపాడే పోలీసు వ్యవస్థలపై దాడికి దిగి పోలీసుల కన్ను పోగొట్టి ప్రభుత్వ వాహనాలకు నిప్పంటించిన తెదేపా నాయకులను అరెస్టుచేయకుండా సన్మానం చేయాలా సామాజిక సాధికారత బస్సుయాత్ర కార్యక్రమాలు తప్పు పట్టే అర్హత తెదేపా నాయకులకు కార్యకర్తలకు లేదు. ఈకార్యక్రమంలో కలికిరి వార్డుమెంబరు వేంపల్లె ఖాదర్‌బాసా, విశ్వనాధ, వైసీపీ సీనియర్ నాయకులు మద్దిరాళ్ల మల్లికా ర్జున, ఎంపీటీసీ బోగేష్, వైసీపీ మైనారిటీ నాయకులు హనీఫ్, వైఎస్సార్‌సీపీ సోషల్ మీడియా కన్వీనర్ భాను ప్రకాష్ నరేష్ పాల్గొన్నారు.

## కార్తీకమాసంలో ఆర్టీసీ యాత్రల కోసం స్పెషల్ సర్వీసులు

పీలేరు, నవంబరు 05 ప్రభాతవార్తః

స్థానిక ఆర్టీసీ డిపో మేనేజరు ప్రజల సౌకర్యార్థం కార్తీకమాసంలో భక్తులు శివనామస్మరం చేస్తూ శివుని దర్శనం కోసం వెలుతుంటారు వారికోసం పీలేరు ఆర్టీసీ డిపోమేనేజరు బండ్లకుమార్ యాత్రా విభాగంలో భాగంగా పీలేరు నుంచి రామేశ్వరం కు మూడురోజులు అల్ట్రా డీలక్సు బస్సు 40 సీట్లు కెపాసిటీ గలపుష్‌బ్యాక్ బస్సును 23-11-2023వతేదీ గురువారం సాయంత్రం 6 గంటలకు పీలేరులో బయలుదేరి రామేశ్వరం, తిరుచందూర్, శ్రీరంగం, సమయపురం, తంజావూరు, చిదంబరం, తిరునల్లార్, వైదీశ్వరన్, స్వామిమలై, కుంభకోసం చూసుకుని 26వ తేదీ ఆదివారం అరుణాచలం నందు గిరిప్రదర్శన చేసుకుని పీలేరుకు వచ్చును, రాను పోను టిక్కెట్ ధర రూ.3300లు, టిక్కెట్లు కావలసిన వారు రిజర్వేషన్ చేసుకోవాలన్నారు.పీలేరు నుంచి ముక్కోటి, గుడిమల్లం, శ్రీకాళహస్తి, కపిలతీర్థం, ప్రతి సోమవారం నవంబరు 20, 27వ తేదీలు, డిసెంబరులో 04, 11 వతేదీలలో ఉదయం 5గంటలకు బయ లుదేరును, రాను పోను దేవాలయాల సందర్శించి తీసుకుని రావడానికి టిక్కెట్ ధర రూ.400లుగా ధరలు నిర్ణయించడమైనది. కావున ఈఅవకాశాన్ని ప్రజలు, భక్తులు సద్వినియోగం చేసుకోవాలని డిపో మేనేజరు కోరారు.సంప్రదించవలసిన వారుః డిపో మేనేజరు 9959225679, అసిస్టెంట్ మేనేజరు 9014700628, కే.వి.రమణ 7893152748లను సంప్రదించాలని కోరారు.

## ఘనంగా వరల్డ్ సండే స్కూల్ డే సెలబ్రేషన్స్

కడప కార్పొరేషన్, నవంబరు 5, ప్రభాతవార్త:



దక్షిణ స్వచ్ఛం ద సంస్థ అధ్యక్షులు పల్లె కొండు సంపత్ కుమార్ ఆధ్వర్యం లో ఏసు పిలుచుచు న్నాడు ప్రార్థనా గోపురం నందు వరల్డ్ సండే స్కూల్ డే సందర్భంగా కేక్ కట్ చేసి పిల్లలకు ఆటల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భం గా వారు తెలుపుతూ పిల్లలను చిన్నతనం నుంచే దేవుని మార్గంలో నడుపుతూ ఉంటే వారు సత్‌ప్రవర్తన కలిగి సమాజంలో పేరు ప్రఖ్యాతలు తెచ్చుకొని మంచి గా ఉంటారని తెలిపారు. కార్యక్రమంలో బ్రదర్ సునీల్, టీచర్లు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీపీని పరామర్శించిన ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి



రామాపురం, నవంబరు 5, ప్రభాతవార్త:

రామాపురం మాజీ ఎంపీపీ నసిరూన్ సుల్తానా ఇటీవల ప్రమాదంలో గాయపడి చికిత్స పొంది విశ్రాంతి పొందుతున్నారు. కడపలో విశ్రాంతి పొందుతున్న మాజీ ఎంపీపీ నసిరూన్ సుల్తానా ను ఆదివారం ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి పరామర్శించి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. వైఎస్ఆర్‌సీపీ నాయకులు షేక్ నియామతుల్లా, ఇంతియాజ్, ఫైరోజ్, అలీఖాన్, జాఫర్, సీఎస్ ఇంతియాజ్, నియాజ్ అహ్మద్ గౌస్, మొహిద్దీన్, ఖతీఫ్, ఇదయతుల్లా తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ అరాచకాలకు టీడీపీ వైపు మొగ్గుచూపుతున్న ప్రజలు



కడప వైద్యవిభాగం, నవంబరు 5, ప్రభాతవార్త:

కడప నియోజకవర్గంలో వైసీపీ చేస్తున్న అరాచకాలకు ప్రజలు టీడీపీ వైపు మొగ్గు చూపుతున్నారని వైసీపీ నుంచి టీడీపీలోకి భారీగా మహిళలు, ప్రజలు చేరికలు జరుగుతున్నాయని కడప తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఆర్.మాధవి రెడ్డిలు తెలిపారు. నగరంలోని 2వ డివిజన్ చలమారెడ్డిపల్లెలో దాదాపు 50 కుటుంబాలను టీడీపీలో చేరారు. వారికి పార్టీ కండువాలు వేసి ఆహ్వానించడం జరిగింది. టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు ఆర్.శ్రీనివాసరెడ్డి, మాధవిరెడ్డిలు మాట్లాడుతూ సీఎం జగన్ రాక్షస ఆనందం పొందుతున్నారని కడపలో వైసీపీ అరాచకం ఎక్కువైందన్నారు. యువతకు ఉద్యోగాలు లేక ఎన్నో ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ రాక్షస పాలనకు ఓటు అనే ఆయుధంతో వైసీపీకి చరమ గీతం పాడాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాత కడప మాజీ సర్పంచ్ కృష్ణారెడ్డి, కంచర్ల రమణారెడ్డి, నక్కల శివరాం, నాయకులు చలమా రెడ్డిపల్లె శ్రీనివాసులరెడ్డి, పవన్‌కుమార్‌రెడ్డి, రామాంజులరెడ్డి, శ్రీకాంత్, నంద్యాల రవికుమార్, నాగసుబ్బన్న, కువైట్ సుబ్బయ్య, హనుమంతనాయుడు, రమణయ్య నాయుడు, సురేష్ నాయుడు, జనార్ధన్‌రెడ్డి, పార్వతి, రాము, కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## ఆటోను ఢీకొన్న ట్రాక్టర్

### మహిళకు తీవ్ర గాయాలు



చిన్నమండెం, నవంబర్ 5(ప్రభాతవార్త):

మండలంలోని కేశాపురం గ్రామం చెక్‌పోస్టు సమీపంలో బోనమల రోడ్డు మార్గంలో జగనన్న కాలనీ వద్ద ఆదివారం ఉదయం ఆటోను ట్రాక్టర్ ఢీకొన్న సంఘటనలో కేశాపురం కస్పాకు చెందిన షాబాన అను మహిళకు కాలు విరిగి తీవ్రంగా గాయపడింది. వివరాలలోకి వెళ్లితే.. సయ్యద్ మహమ్మద్ రసూల్ ఆటోలో ఏపీ39టీహెచ్ 7471లో కూలీలను ఎక్కించుకొని కేశాపురం చెక్‌పోస్టు దగ్గర వస్తుండగా ఎదురుగా వస్తున్న ఏపీ39ఎన్ఆర్ 9652 ట్రాక్టర్ ఆటోను ఢీకొంది. ఈ సంఘటనలో మహిళతో పాటు ప్రయాణీకులకు గాయాలయ్యాయి. ఆటో డ్రైవర్ ఫిర్యాదు మేరకు ఎస్ఐ రమేష్‌బాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం

### టిడిపి జిల్లా అధ్యక్షులు జగన్‌రాజు



రాజంపేట అర్బన్, నవంబరు 5 ప్రభాతవార్త

తెలుగుదేశంపార్టీ అధికారంలోకి వస్తేనే రాష్ట్రం అన్నివిధాల అభివృద్ధి చెందుతుందని ప్రజలు చంద్రబాబు నాయకత్వాన్ని ఆదరించాలని జిల్లా అధ్యక్షులు చమర్తి జగన్‌మోహన్‌రాజు కోరారు. ఆదివారం టిడిపి రాజంపేట అసెంబ్లి ఇన్‌ఛార్జి బత్యాల చెంగల్‌రాయుడు ఆధ్వర్యంలో జరిగిన సిద్ధవటం మండలం 11వ బెటాలియన్ ప్రాంతంలో కలిసి పర్యటించారు. బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జగన్‌రాజు మాట్లాడుతూ ప్రతిరైతుకు యేడాదికి 20 వేల ఆర్థికసాయం అందిస్తామన్నారు. తల్లికి వందనం ద్వారా యేడాదికి 15 వేల రూపాయలు సహాయం చేస్తామన్నారు. బత్యాల మాట్లాడుతూ తెలుగుదేశంపార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే మహాశక్తి ద్వారా ఆడబిడ్డ నిధి కింద 15 వేల రూపాయలు, దీపం పథకం కింద ప్రతి కుటుంబానికి ఉచితంగా 3 గ్యాస్‌సిలిండర్లు, ఆర్టీసి బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, మండల కమిటి అధ్యక్షులు మోహన్‌రెడ్డి, దశరథనాయుడు, కాడే శ్రీనివాసులునాయుడు, జంగాలపల్లె మాజీ సర్పంచ్ సుబ్బారెడ్డి, రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## శెట్టిగుంటలో ఓటర్ల నమోదుపై అవగాహన

రైల్వేకోడూరు రూరల్, నవంబరు 5 ప్రభాతవార్త



రైల్వేకోడూరు మండలంలోని శెట్టిగుంట వద్ద ఓటర్ల నమోదుపై తహశిల్దారు రామ్మోహన్ అవగాహనను కల్పించారు. రాష్ట్ర ఎలక్ట్రోరల్ అధికారి ఆదేశాల మేరకు మండలంలో ఓటర్ల నమోదుపై ప్రత్యేక కార్యక్రమాలను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులు ఓటరు నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమం జనవరి 1వ తేదీ వరకు జరుగుతుందని మండలంలోని ఓటర్లు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి షఫీ, సర్పంచ్, విఆర్ఒలు పాల్గొన్నారు.

## ఓటరు జాబితాను పరిశీలించిన ఎమ్మెల్సీ రామగోపాల్‌రెడ్డి

పులివెందుల, నవంబర్ 5, ప్రభాతవార్త ః



పట్టణంలోని సత్రం స్కూల్ నందు జరుగుతున్న ఓటరు జాబితా ప్రక్రియను పశ్చిమ రాయలసీమ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి ఆదివారం పరిశీలించారు. ఏపీ భవిష్యత్తు ఈ ఓటర్ల జాబితా మీద ఆధారపడి ఉంటుందని, కావున ఎలాంటి అభ్యంతరాలు, అవాంతరాలు, డబుల్ ఎంట్రీలు ఉన్న ఓటర్లను స్థానికంగా లేనటువంటి ఓటర్లను, చనిపోయిన ఓటర్లను గుర్తించి వాటిని తొలగించాలని కోరారు. అదే విధంగా కొత్తగా ఓటర్లు నమోదు చేయాల్సిన బాధ్యత బీఎల్‌వోలదే అని, ఏవైనా అభ్యంతరాలుంటే కఠినంగా వ్యవహరించాల్సి ఉంటుందని ఈ సందర్భంగా రామగోపాల్‌రెడ్డి బీఎల్‌వోలకు సూచించారు. కార్యక్రమంలో కడప పార్లమెంటు కార్యదర్శి బొజ్జ మైసూరారెడ్డి, నారేపల్లె రమణారెడ్డి, పులివెందుల పట్టణ యూత్ అధ్యక్షుడు వెంకటేశ్వర్‌రెడ్డి, రోటరీపురం రఫి, తెదేపా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రేమాలయంలో వృద్ధులకు పండ్లు పంపిణీ



రామాపురం, నవంబరు 5, ప్రభాతవార్త:

వీరబల్లి మండలం పుత్తావాండ్లపల్లెకు చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త సిరిగిరి శ్రీనివాసులురెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని వీఆర్డీఎస్ ఆధ్వర్యంలో ఆ సంస్థ ఛైర్మన్ సురేంద్రారెడ్డి రామాపురం మండలం బండపల్లె వద్ద ఉన్న ప్రేమాలయం వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృద్ధులకు సేవ చేయడం అనేది చాలా సంతృప్తిదాయకమని, వృద్ధుల పట్ల చిన్నచూపు చూడకుండా వారికి సేవ చేసినప్పుడే సమాజంలో సరైన గుర్తింపు, గౌరవం లభిస్తుందన్నారు. ప్రముఖ పారిశ్రామికవేత్త సిరిగిరి శ్రీనివాసులురెడ్డి, ప్రజాసేవ చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారని ఆయన కొనియాడారు. గత 20 ఏళ్ల నుంచి వీఆర్డీఎస్ సంస్థ ఉమ్మడి కడప జిల్లా వ్యాప్తంగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ ముందుకు సాగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తుమ్మల రమేష్, చలమారెడ్డి, ఆశ్రమం మేనేజర్ దేవనాథరెడ్డి, కోఆర్డినేటర్ ఏవీ సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎస్టీయూఏపీ ఆధ్వర్యంలో స్వచ్ఛంద పదవీ విరమణ సన్మానోత్సవం

వేంపల్లె, నవంబర్ 5, ప్రభాతవార్త ః



ఉద్యోగంలో చేరిన ప్రతి ఒక్కరికీ పదవీ విరమణ తప్పదని పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ మాజీ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి అన్నారు. ఎస్టీయూఏపీ రాష్ట్రోపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం వేంపల్లెలోని ఎస్ఎన్ఆర్ కల్యాణ మండపంలో స్వచ్ఛంద పదవీ విరమణ సన్మానోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్టీయూఏపీ రాష్ట్ర కన్వీనరు నరెడ్డి సంగమేశ్వర్‌రెడ్డి అధ్యక్షత వహించారు. పలువురు రాజకీయ ప్రముఖులు, అధికారులు, ఉపాధ్యాయ సంఘాలు, నేతలు, స్వచ్ఛంద పదవీ విరమణ చేసిన ఎస్టీయూఏపీ రాష్ట్ర కౌన్సిలరు స్థానిక ఎంపీపీ పాఠశాల హెచ్ఎం సింగారెడ్డి నరసింహారెడ్డిని కలిసి ఆయనకు శాలువా కప్పి పూలమాలలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మాజీ రాజ్యసభ సభ్యులు, ఏపీసీసీ మీడియా ఛైర్మన్ డాక్టర్ ఎన్.తులసిరెడ్డి, శాసనమండలి మాజీ డిప్యూటి ఛైర్మన్ ఎస్‌వి సతీష్‌రెడ్డి, వేంపల్లె జడ్పీటీసీ సభ్యుడు ఎం.రవికుమార్‌రెడ్డి, వైకాపా కన్వీనరు, ఏపీఐఐసీ డైరెక్టరు కె.చంద్ర ఓబుళరెడ్డి, జేపీఎస్ కన్వీనరు, సర్పంచి ఆర్.శ్రీనివాసులు, వేంపల్లె తహసీల్దారు చంద్రశేఖర్‌రెడ్డి, ఎంఈవోలు బండి వీరారెడ్డి, స్టాలిన్ ఐజాక్, ఎస్టీయూఏపీ ప్రధాన కార్యదర్శి తిమ్మన్న, ఉపాధ్యాయ వాణి చీఫ్ ఎడిటర్ గాజుల నాగేశ్వరరావు, మాజీ ప్రధాన కార్యదర్శి మల్లు రఘునాథరెడ్డి, అదనపు ప్రధాన కార్యదర్శి బాలగంగిరెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు దాదాపీర్, జిల్లా అధ్యక్షుడు రమణారెడ్డి, కార్యదర్శి ఇలియాస్, ప్రధాన కార్యదర్శి వెంకట సుబ్బయ్య, ఎస్టీయూఏపీ నేతలు, ఉపాధ్యాయులు, విశ్రాంత ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఉద్యానవన పంటలకు సాగుకు పెట్టింది పేరు రైల్వేకోడూరు

### – మామిడి, చీనీ, నిమ్మ పంటల సాగుకు అనుకూలం

ఓబులవారిపల్లె, నవంబరు 5, ప్రభాతవార్త:



రైల్వేకోడూరు నియోజకవర్గంలో ఉద్యాన పంటలకు అనువైన ప్రదేశం అనుకూలమైన వాతావరణం కాబట్టి మామిడి, నిమ్మ పంటలతో పాటు అరటి, బొప్పాయి, చీనీ తదితర పంటలు సాగు చేసుకునేందుకు వాతావరణం అనుకూలమని ఉద్యానవన శాస్త్రవేత్తలు కూడా పరిశోధనల ద్వారా రైతులకు ఈ పంటల సాగుపైన అవగాహన సదస్సులు నిర్వహించారు. అంతేకాకుండా వాగునపల్లి ప్రాంతంలో విజయరత్న నర్సరీలో విస్తారంగా మామిడి, చీనీ, నిమ్మ, సపోట తదితర పంట మొక్కలను విత్తనం వేసి ఇతర జిల్లాలకు, రాష్ట్రాలకు పంపిణీ చేస్తూ కోడూరు కోస్తా ప్రాంతంగా మొక్కలు పెంపకంలో అంచలంచెలుగా అభివృద్ధి చెందడంతో పలువురు నియోజకవర్గ రైతులు హర్షం వ్యక్తం చేస్తూ ఈ పండ్ల తోటలను భూములు కలిగిన రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని పలువురు రైతులను నర్సరీ యజమానులు కోరుతున్నారు.

## ఓటు కార్డు ప్రక్రియను పరిశీలించిన తహశిల్దారు



నందలూరు, నవంబరు 5 ప్రభాతవార్త

నందలూరు మండలంలోని నాగిరెడ్డిపల్లె మేజర్ గ్రామ పంచాయతిలో ఆదివారం ఓటర్ల జాబితాను మండల తహశిల్దారు వైఎస్ సత్యానంద పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్లు ఏవైనా అభ్యంతరాలు ఉంటే ప్రతి పంచాయతిలో ఉన్న బూత్‌లెవల్ ఆఫీసర్లకు తెలియజేయాలని వాటిని పరిశీలించి సమస్యకు పరిష్కారం చూపుతామని ఆయన అన్నారు. అన్నమయ్య జిల్లా వక్ఫ్‌బోర్డు ప్రధాన కార్యదర్శి అమీర్ పంచాయతిలో కొన్ని ఓట్లు తొలగించారని, మరికొన్ని అడ్రస్సును మార్చారని, ఒకే కుటుంబం ఓట్లు క్రమసంఖ్యలో లేవని తహశిల్దారు దృష్టికి తీసుకురావడం జరిగింది. దానికి తహశిల్దారు వివరణ ఇస్తూ వాటిని వీలైనంత త్వరగా పరిష్కరించి తుది జాబితాను అందజేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విఆర్ఒ చంద్రశేఖర్‌రాజు, హజరత్ ఖాదర్‌వలి దర్గా కమిటి ఛైర్మన్ కమాల్‌బాషా, బిఎల్ఒలు, ప్రజలు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితా విధి నిర్వహణలో బీఎల్ఓలు బేష్

### – తహసీల్దార్ శ్రీనివాసులు



తంబళ్లపల్లె, నవంబరు 5, ప్రభాతవార్త:

ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు తంబళ్లపల్లెలో జరుగుతున్న ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమంలో బీఎల్ఓల పనితీరు బాగుందని తహసీల్దార్ శ్రీనివాసులు ప్రశంసించారు. ఆదివారం ఆయన మండలంలోని పలు పోలింగ్ కేంద్రాలను ముమ్మరంగా పర్యటించి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా నూతన ఓటర్ల నమోదుకు ప్రాధాన్యత ఇవ్వాలని అదే విధంగా డబుల్ ఎంట్రీలు, ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి షిఫ్టింగ్ ఓట్లు, మృతి చెందిన వారి ఓట్లు తొలగింపుపై దృష్టి సారించాలన్నారు. ఓటరు నమోదులో అందిన ఫిర్యాదులను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించాలని ఏదైనా సమస్యలు ఎదురైతే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఓటరు నమోదు కార్యక్రమం నిష్పక్షపాతంగా జంగాలని సూచించారు. బీఎల్ఓలు సాయంత్రం వరకు పోలింగ్ స్టేషన్‌లోనే ఉండి ఫిర్యాదులు తీసుకోవాలని తెలిపారు. ఆయన వెంట కంప్యూటర్ ఆపరేటర్లు దినకర్, కిశోర్, వీఆర్వోలు, బీఎల్ఓలు, ఓటర్లు పాల్గొన్నారు.

## శ్రీ చౌడేశ్వరీదేవి ఉత్సవాలలో సుగవాసి ప్రసాద్‌బాబు



చిన్నమండెం, నవంబర్ 5(ప్రభాతవార్త):

మండలంలోని దిగువగొట్టివీడు గ్రామం రామాపురంలో జరుగుతున్న శ్రీశ్రీశ్రీ చౌడేశ్వరీదేవి జ్యోతి ఉత్సవ కార్యక్రమానికి మాజీ టీటీడీ పాలకమండలి సభ్యులు, రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు సుగవాసి ప్రసాద్‌బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తొగట వీర క్షత్రియ సంఘం, గ్రామ ప్రజలు ఘనస్వాగతం పలికి అమ్మవారికి జ్యోతి ఉత్సవ కార్యక్రమంలో ప్రత్యేక పూజలు జరిపించి ఆలయ కమిటీ సభ్యులు తీర్థప్రసాదాలు అందజేసి శాలువా కప్పి సన్మానం చేశారు. అనంతరం మోడెం చంద్రశేఖర్ ఏర్పాటు చేసిన విందులో భరత్‌కుమార్ ఏర్పాటు చేసిన విందులో ప్రసాద్‌బాబు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దిగువగొట్టివీడు గ్రామంలో సుడిగాలి పర్యటన చేసిన రాంప్రసాద్‌రెడ్డి



చిన్నమండెం, నవంబర్ 5(ప్రభాతవార్త):

మండల పరిధిలోని దిగువగొట్టివీడు గ్రామంలో రాయచోటి నియోజకవర్గ టీడీపీ నాయకులు మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి సుడిగాలి పర్యటన చేశారు. ఆదివారం రామాపురంలో శ్రీచౌడేశ్వరీదేవి జ్యోతి ఉత్సవాల సందర్భంగా గ్రామస్తుల ఆహ్వానం మేరకు గ్రామానికి వెళ్లిన రాంప్రసాద్‌రెడ్డికి గ్రామస్తులు, అభిమానులు బాణసంచాలతో, పూలమాలలతో ఘనస్వాగతం పలికారు. గ్రామంలో అన్ని వీధులు తిరుగుతూ ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలుకరిస్తూ ఇంటింటికీ తిరిగారు. గ్రామానికి వెళ్లిన మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డికి రామలక్ష్మణ విందు కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మండల బీసీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఓటు స్పెషల్ క్యాంప్ ద్వారా డబుల్ ఎంట్రీ సవరణ

### – అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి : బీఎల్ఓలు

ఓబులవారిపల్లె, నవంబరు 5, ప్రభాతవార్త:



ఓటు స్పెషల్ క్యాంప్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఓటు లేకుండా డబుల్ ఎంట్రీ ఉన్న వాటిని సవరించుకోవడం కోసం ఓబులవారిపల్లె జిల్లా పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో బీఎల్ఓలు హరిప్రసాద్, రాంబంటు తెలిపారు. ఇందులో భాగంగా డబల్ ఎంట్రీ ఓటరు నమోదును అలాగే కువైట్‌లో ఉన్న వారి చిరునామా బట్టి వాటర్ జాబితాను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు డబుల్ ఎంట్రీ ఉన్న ఓటరు పేర్లను నమోదు చేసుకొని తహసీల్దారు పుల్లారెడ్డికి పంపుతున్నట్లు వారు తెలిపారు. సీనియర్ రాజకీయ నాయకులు బండి కృష్ణయ్య, ఎస్బీఎం, సుబ్బరాయుడు, చలపతి, వెంకటేష్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పలపాడులో ఎమ్మెల్యే పర్యటన



జమ్మలమడుగు, నవంబరు 5, ప్రభాతవార్త:

ఇటీవల కాలంలో వర్షాలు లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని మైలవరం జలాశయం నుంచి నీటిని విడుదల చేయించడం జరిగింది. నీటిని విడుదల చేసినా కూడా కొన్ని గ్రామాలకు నీరు వెళ్లడం లేదని తెలుసుకున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి ఎన్‌బీసీ నొస్సం బ్రాంచ్ కెనాల్ మొత్తం ఆదివారం పరిశీలించారు. కెనాల్ మొత్తం మట్టితో నిండిపోవడం వలన ఎన్‌బీసీ కెనాల్ కింద సాగులో ఉన్న పొలాలకు మైలవరం నుంచి నీరు విడుదల చేసినా కూడా చివరి ఆయకట్టు వరకు నీరు వెళ్లడం లేదని తెలుసుకున్నారు. ఉప్పలపాడు గ్రామం వద్ద కెనాల్ వద్ద కాలువ మొత్తం మట్టి నిండుకున్నదని పరిశీలించి ఇరిగేషన్ అధికారులను వెంట బెట్టుకొని జేసీబీ యంత్రాలతో మట్టిని తొలగించారు. ఈ సమస్యను తెలుసుకుని వెంటనే పరిష్కరించిన ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డికి ఉప్పలపాడు, గుండ్లకుంట, మేడిదిన్నె, పాలూరు, చదిపిరాళ్లదిన్నె తదితర గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప్పలపాడు గ్రామ రైతులు మరియు పెద్దముడియం మండలానికి చెందిన రైతులు పాల్గొన్నారు.

## శ్రీవారికి విశేష పూజలు

బద్వేలు, నవంబర్ 5 ప్రభాతవార్త :



పట్టణంలోని నెల్లూరు రోడ్డులోని శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ కళ్యాణ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో శ్రీవారికి ట్రస్టుబోర్డు ఛైర్మన్ బాదిరెడ్డి వెంకటరామిరెడ్డి మరియు కమిటి సభ్యుల ఆధ్వర్యంలో పలు రకాల విశేష పూజలను వైభవంగా నిర్వహించారు. సిద్దవటం రోడ్డులని గోదాదేవి సహిత శ్రీ వేంకటేశ్వర స్వామి , అభయాంజనేయ స్వామి దేవాలయంలో శనివారం ఆలయ పూజారి వీరేశాచారి ఆధ్వర్యంలో తెల్లవారుఝామునే అభిషేకం, కుంకుమార్చన నిర్వహించారు. ప్రత్యేక ఉభయదాతలుగా అడ్వకేట్ పత్తి నాగేంద్ర ప్రసాద్, మాజీ మార్కెట్‌యార్డు డైరెక్టర్ మాలే పాటి సునీల్‌కుమార్, వల్లంకొండు శివ కుమార్, సల్లగొలుసుల వెంకటేశ్వర్లు, రఘురామయ్యలతో పాటు పలువురు ఉభయదారుల కు స్వామివారి సన్నిదిలో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశా రు.కార్యక్రమంలో

## ఓటరు జాబితాను పరిశీలించిన క్లస్టర్ ఇన్‌ఛార్జి

పులివెందుల రూరల్, నవంబర్ 5, ప్రభాతవార్త ః



పులివెందులలో ఏర్పాటు చేసిన పోలింగ్ స్టేషన్లలో ఓటరు లిస్టులను రాష్ట్ర మైనార్టిసెల్ అధికార ప్రతినిధి, క్లస్టర్ ఇన్‌ఛార్జి షేక్ మహబూబ్‌బాషా, పట్టణ ప్రధాన కార్యదర్శి షక్ ఖాసింవల్లి, సత్రం స్కూల్ గర్ల్స్ క్లాపీజి, ఎస్సీ హాస్టల్ సెంటర్లలో ఏర్పాటు చేసిన 83, 85, 86, 87, 89, 90, 91, 92ల బూత్‌లలో ఓటరు లిస్టులలో డబుల్ ఎంట్రీ, చనిపోయిన వారి ఓటర్లను పరిశీలించారు.

## పులపత్తూరు వరద బాధితులకు మలిశెట్టి ఇంటి సామగ్రి వితరణ

రాజంపేట అర్బన్, నవంబరు 5 ప్రభాతవార్త

జనసేన అసెంబ్లి ఇన్‌ఛార్జ్ మలిశెట్టి వెంకటరమణ పులపత్తూరు గ్రామానికి చెందిన శివారెడ్డికి ఆదివారం ఇంటి సామగ్రిని వితరణ చేశారు. తలుపులు, దాలమందరాలు, ఇతర సామగ్రిని శివారెడ్డికి అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నేతలు శ్రీను, రాకాల రామయ్య, పోలిశెట్టి శ్రీనివాసులు, భాస్కరపంతులు, శిరీషా తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మలిశెట్టి వెంకటరమణ మాట్లాడుతూ వరదబాధితులను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. నేటికి వరదబాధిత ప్రజలు నేటికి గుడారాల్లో నివశిస్తున్నారని విమర్శించారు.

## పేదలకు వరం గరీబ్ కల్యాణ్ అన్నయోజన



వేంపల్లె, నవంబర్ 5, ప్రభాతవార్త ః

దేశంలో ఏ ఒక్కరు ఆకలితో ఉండకూడదని భావించి ప్రధాని నరేంద్ర మోదీ ప్రధానమంత్రి గరీబ్‌కల్యాణ్ అన్నయోజన ను మరో 5ఏళ్లు పొడిగించారని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరిప్రసాద్ తెలిపారు. వేంపల్లెలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. 2020లో ప్రధానమంత్రి గరీబ్‌కల్యాణ్ అన్నయోజన ప్రారంభించారని, దీంతో 80కోట్ల మందికి ఉచిత బియ్యం పంపిణీ చేస్తారని చెప్పారన్నారు. కరోనా కష్టకాలంలో ఉచితంగా కరోనా వ్యాక్సిన్, ఉచిత బియ్యం అందించడం జరిగిందన్నారు. భారతదేశాన్ని ప్రగతిపథంలో అంతర్జాతీయంగా అగ్ర స్థానంలోకి తీసుకువెళ్తున్నందున ప్రధాని మోదీకి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షురాలు సుష్మా, బీజేపీ మండల శాఖ అధ్యక్షుడు సునీల్‌కుమార్, కిసాన్‌మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రసాద్ రెడ్డి, దొంతు సుమన్, కిరణ్, చరణ్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పాలన అంటే సకాలంలో జీతాలు చెల్లించకపోవడమా!

### యూటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మాదవ విజయకుమార్ నిలదీత

బద్వేల్ అర్బన్, నవంబర్ 5, ప్రభాతవార్త ః

సంక్షేమ పాలన అంటే ఉద్యోగ, ఉపాధ్యాయులకు సకాలంలో జీతాలు చెల్లించకపోవడమా అని యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మాదన విజయ కుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీశారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు సకాలంలో జీతాలు చెల్లించకపోవడాన్ని నిరసిస్తూ ఆదివారం ఉదయం బద్వేలులో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాదన విజయకుమార్ మాట్లాడుతూ ప్రతినెలా ఒకటో తేదీ ఉద్యోగ, ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన జీతాలను రాష్ట్ర ప్రభుత్వం ప్రహసనంగా మార్చి వేసిందని విమర్శించారు. ఉద్యోగుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని పదే పదే ప్రకటిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం జీతాలు సక్రమంగా చెల్లించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఒకపక్క రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మెరుగ్గా ఉందని ప్రకటిస్తూనే మరో ప్రక్క జీతాలు చెల్లించకపోవడం ఏంటని ఆయన ప్రభుత్వాన్ని నిలదీశారు. ఆలస్యమైనా సరే ఉద్యోగులకు జీతాలు చెల్లిస్తున్నాము కదా అని రాష్ట్ర ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్ర మాట్లాడటం తగదన్నారు. చేసిన పనికి ప్రతి నెలా ఒకటవ తేదీనే ఉద్యోగులకు జీతాలు చెల్లించాలనే చట్టం ఉందని ఆర్థిక మంత్రికి తెలియదా అని ఆయన ప్రశ్నించారు. ప్రతి నెలా ఉద్యోగులు జీతాల కోసం ప్రభుత్వాన్ని అడుక్కోవాల్సి రావడం దారుణమన్నారు. అప్పులు పుడితేనే ఉద్యోగులకు జీతాలు అనే పద్దతిలో పాలన సాగడం సరి కాదన్నారు. ఉద్యోగుల జీతభత్యాల కోసం పదేపదే అప్పులు చేస్తున్నామనే భావనను ప్రజల్లోకి తీసుకెళ్లెందుకే ప్రభుత్వం ఇలాంటి విధానాలకు పాల్పడుతున్నదని ఆరోపించారు. పదేపదే అప్పులు తెస్తున్న రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర ఆదాయాన్ని ఏమి చేస్తున్నదో సమాధానం చెప్పాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ వైఖరి చూస్తే సంక్షేమ ప్రభుత్వంలో జీతాల సంక్షోభంలా ఉందని ఎద్దేవా చేశారు. ఇప్పటికే ఉద్యోగ, ఉపాధ్యాయులు తమ అవసరాల కోసం దాచుకున్న ప్రావిడెంట్ ఫండ్ ను వాడుకొని, ఉద్యోగుల అవసరాలకు చెల్లించడం లేదని విమర్శించారు. ఉద్యోగులకు చెల్లించాల్సిన పిఆర్సీ, డిఏ, ఎపిజిఎల్ఐ, సరెండర్ లీవ్ బకాయిలను సంవత్సరాల కాలంగా చెల్లించడం లేదన్నారు. ఇప్పుడు జీతాలను కూడా సకాలంలో చెల్లించకుండా ఉద్యోగ, ఉపాధ్యాయులను వేధిస్తున్నదని ఆరోపించారు. ప్రభుత్వం సకాలంలో జీతాలు చెల్లించకపోవడం వల్ల బ్యాంకులలో వ్యక్తిగత, గృహ రుణాలు పొందిన ఉద్యోగ, ఉపాధ్యాయులు డీఫాల్టర్స్ గా మారుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళన బాట పట్టక తప్పదని ఆయన హెచ్చరించారు. ఉద్యోగులకు ఓపిఎస్ విధానాన్ని అమలు చేస్తే ఆర్థిక సంక్షోభం ఏర్పడుతుందని పేర్కొన్న లోక్ సత్తా జయ ప్రకాష్ నారాయణ వ్యాఖ్యలను ఈ సందర్భంగా తీవ్రంగా తప్పు పట్టారు. కార్పొరేట్ సంస్థలకు, గుత్త పెట్టుబడిదారులకు వేల కోట్ల రుణాలను రద్దు చేసినప్పుడు ఏర్పడని ఆర్థిక సంక్షోభం ఉద్యోగులకు పెన్షన్ ఇస్తే ఎలా ఏర్పడుతుందో ఆయనే సమాధానం చెప్పాలన్నారు.

